3rd ANNIVERSARY
సూర్య జాతీయ తెలుగు దినపత్రిక
# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 16 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 258 / పేజీలు : 8 / వెల : రూ.5/-




ఏపీ ఐసెట్ 2024 ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల..



## ట్రూడో ఆరోపణల్లో... నిజం లేదు-భారత్

అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే నిందలు మోపడం వంటి విధానాన్ని కెనడా మొదటి నుంచీ అవలంబిస్తోందని భారత్ ఆరోపించింది.

2



## పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో కలిసి ముందుకెళ్లాలి

: రాజ్‌నాథ్‌సింగ్

పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు.

**హైదరాబాద్:** పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం

## ఏపీ ప్రజలకు సేవ చేయాలని... లేదా?

ఐఏఎస్‌ల పిటిషన్‌పై క్యాట్ కీలక వ్యాఖ్యలు

**ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు**

**అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా?**

- ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి
- స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా?
- వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదు
- ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు
- సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు
- జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదు..ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధం
- ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది
- ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలి
- కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు
- కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదు

2లో




రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలు మరోసారి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు.

**ఢిల్లీ:** రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలు మరోసారి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. "ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా?" అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం

## 48 గంటల్లో నిందితులను పట్టుకున్నాం

**వారికి వేగంగా శిక్ష పడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు**

- దీనిపై విచారణను ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నాం
- "సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం
- దీనిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని కోరుతున్నాం
- పోలీసులకు ఆయుధాల్లాగే ప్రజలకు మొబైల్ ఫోన్లు ఉన్నాయి
- సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం
- మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది
- త్వరితగతిన విచారణకు ఈ కేసును ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నాం
- మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు : ఏపీ హోం మంత్రి అనిత

2లో

**అమరావతి :** శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై అత్యాచార ఘటనలో నిందితులను 48 గంటల్లోనే పోలీసులు పట్టుకున్నారని ఏపీ హోం మంత్రి అనిత తెలిపారు. వారికి వేగంగా శిక్ష పడాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. దీనిపై విచారణను ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. "సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. దీనిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని కోరుతున్నాం. ఇళ్లు, వాణిజ్య స




ముదాయాల వద్ద పెట్టుకున్న సీసీ కెమెరాలను పోలీసుశాఖకు అనుసంధానం




## ఏపీలో జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు వీళ్లే..

**ప్రకటించిన ప్రభుత్వం**

**అమరావతి:** జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొందరు మంత్రులకు రెండు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. ఆ వివరాలివీ..

శ్రీకాకుళం- కొండపల్లి శ్రీనివాస్
విజయనగరం- వంగలపూడి అనిత
పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ- అచ్చెన్నాయుడు
విశాఖపట్నం- డోలా బాలవీరాంజనేయస్వామి
అల్లూరి సీతారామరాజు- గుమ్మిడి సంధ్యారాణి
అనకాపల్లి- కొల్లు రవీంద్ర
కాకినాడ- పొంగూరు నారాయణ
తూర్పుగోదావరి- నిమ్మల రామానాయుడు
ఏలూరు- నాదెండ్ల మనోహర్
పశ్చిమగోదావరి, పల్నాడు- గొట్టిపాటి రవికుమార్
ఎన్టీఆర్- సత్యకుమార్ యాదవ్
కృష్ణా- వాసంశెట్టి సుభాష్

..2వ పేజీలో


## 'ముంచుకొస్తున్న'.. 'ముప్పు'..!!

ఏపీని మరోసారి వాన గండం వెంటాడుతోంది. ఏపీ వైపు మరో తుపాను దూసుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం 24 గంటల్లో బలపడి వాయుగుండంగా మారనుంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ రెండు రోజుల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు పయనించనుంది. అల్పపీడనం ప్రభావంతో ఏపీ, తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ హెచ్చరించింది. దక్షిణ కోస్తా తీరం వెంబడి 35 నుంచి 45 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ .. బాపట్ల, కృష్ణా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. చిత్తూరు, కడప సహా రాయలసీమలో చాలాచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

**దూసుకొస్తున్న తుఫాన్.. ఏపీకి మరో గండం**

- ఏపీలోని పలు ప్రాంతాలకు అతి భారీ వర్ష సూచన
- బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది
- ఇది బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది.
- రాయలసీమలో విస్తృతంగా వర్షాలు కురవనున్నాయి
- కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి గంటకు 35-55 కి. మీ వేగంతో ఈదురుగాలులు
- మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ
- అల్పపీడనం కారణంగా రెండో రోజు నెల్లూరు
- జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు
- వెంకటగిరి, నెల్లూరులో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం

2లో




**అమరావతి :** బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. తదుపరి రెండు రోజులలో పశ్చిమ-వాయవ్య దిశగా ఉత్తర తమిళనాడు, దక్షిణకోస్తా తీరాల వైపు కదలనుంది. దీని ప్రభావంతో ఇవాళ, రేపు దక్షిణకోస్తా, రాయలసీమలో విస్తృతంగా వర్షాలు కురవనున్నాయి. కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలుచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇవాళ పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు చెప్పారు. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి గంటకు 35-55 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని.. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. అల్పపీడనం కారణంగా రెండో రోజు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. అధికారులు 146 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. వెంకటగిరి, నెల్లూరులో ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. కావలి, కొడవలూరు మండలాల్లోని లోతట్టు ప్రాంతాలకు చెందినవారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు, గాలులు వీచే అవకాశం ఉన్న కారణంగా.. రెండో రోజు కూడా విద్యా సంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. కొనకలమెట్ల, పొదిలి, పొన్నలూరు, పామూరులో అధిక వర్షపాతం నమోదైంది. ఒంగోలు, కొత్తపట్నం, టంగుటూరు, సింగరాయకొండ మండలాల్లో తీరప్రాంత గ్రామాల్లో

సూర్య



# ట్రూడో ఆరోపణల్లో నిజం లేదు-భారత్

**అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే నిందలు మోపడం వంటి విధానాన్ని కెనడా మొదటి నుంచీ అవలంబిస్తోందని భారత్ ఆరోపించింది.**

కెనడాలో నేర కార్యకలాపాలకు భారత్ మద్దతు ఇస్తోందంటూ ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది. అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే నిందలు మోపడం వంటి విధానాన్ని కెనడా మొదటి నుంచీ అవలంబిస్తోందని ఆరోపించింది. నిజ్జర్ హత్య కేసుకు సంబంధించి విశ్వసనీయమైన సమాచారాన్ని ఇచ్చామని కెనడా చేస్తున్న వాదనల్లో నిజం లేదని తెలిపింది. గతంలో చేసిన ఆరోపణల్లో భాగంగానే పాత విషయాలను ట్రూడో మళ్లీ తెరపైకి తెచ్చారని విదేశాంగశాఖ వర్గాలు పేర్కొన్నట్లు సమాచారం. "నిజ్జర్ హత్య కేసులో భారత్‌కు విశ్వసనీయమైన సాక్ష్యాధారాలను అందించామన్న కెనడా అధికారుల వాదనలో నిజం లేదు. అస్పష్టమైన ఆరోపణలు చేయడం, తిరస్కరిస్తే భారత్‌పై నిందలు మోపడం.. మొదటి నుంచి కెనడా విధానం ఇదే. దక్షిణాసియా వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి నేరస్థులను భారత ఏజెంట్లు ఉపయోగించుకుంటున్నారని కెనడా పోలీసుల ఆరోపణలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. కెనడాలోని భారత హైకమిషనర్‌తో గతేడాది చర్చలు జరిపిన తర్వాత.. ఇప్పుడు ఆయనను ట్రూడో ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడం అసంబద్ధం" అని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కెనడా-భారత్ మధ్య తాజాగా చోటుచేసుకున్న పరిణామాలపై స్పందించిన ట్రూడో.. మళ్లీ పాత పాటే పాడారు. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందని తమ నిఘా వర్గాలు పేర్కొన్నాయని.. ఇందుకు సంబంధించి ఆధారాలు ఇచ్చామని అన్నారు. ఈ విషయంలో ఏజెంట్లపై చర్యలు, తదితర అంశాలపై చర్చించేందుకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే ట్రూడో వ్యాఖ్యలను భారత్ తోసిపుచ్చింది.



## 'ముంచుకొస్తున్న'..'ముప్పు'..!!

**(మొదటిపేజి తరువాయి)** 8 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. నేడు జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.

## ఏపీ ప్రజలకు సేవ చేయాలని లేదా?

**(మొదటిపేజి తరువాయి)** తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.

## 48 గంటల్లో నిందితులను పట్టుకున్నాం

**(మొదటిపేజి తరువాయి)** చేస్తే నేర నియంత్రణ సాధ్యమవుతుంది. పోలీసులకు ఆయుధాల్లాగే ప్రజలకు మొబైల్ ఫోన్లు ఉన్నాయి. వాటిని వినియోగించి నేర నియంత్రకు సహకరించాలి. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. శ్రీసత్యసాయి జిల్లాలో జరిగిన ఘటనలో ఐదుగురు నిందితులను పట్టుకోగా.. వారిలో ఒకరిపై 37 కేసులు ఉన్నాయి. ఆ నిందితుడిపై అత్యాచార ఆరోపణలూ ఉన్నాయి. అందుకే త్వరితగతిన విచారణకు ఈ కేసును ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నాం. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు" అని హెూం మంత్రి అన్నారు.

## ఏపీలో జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు వీళ్లే..

**(మొదటిపేజి తరువాయి)**

గుంటూరు- కందుల దుర్గేష్
బాపట్ల- కొలుసు పార్థసారథి
ప్రకాశం- ఆనం రామనారాయణరెడ్డి
నెల్లూరు- ఎన్ఎండీ ఫరూక్
నంద్యాల- పయ్యావుల కేశవ్
అనంతపురం- టీజీ భరత్
శ్రీసత్యసాయి, తిరుపతి- అనగాని సత్యప్రసాద్
వైఎస్ఆర్- ఎస్.సవిత
అన్నమయ్య- బీసీ జనార్దన్‌రెడ్డి
చిత్తూరు- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

## అమెరికాతో కీలక డీల్..

**ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు భారత్ సంతకాలు**

**దేశ రక్షణకు సంబంధించి అమెరికాతో భారత్ కీలక ఒప్పందంపై సంతకం చేసింది. దానిలోభాగంగా ఆ దేశం నుంచి ప్రిడేటర్ డ్రోన్లను సమకూర్చుకోనుంది.**




సరిహద్దుల్లో చైనా, పాకిస్థాన్‌ల నుంచి నిరంతరం ముప్పు పొంచివున్న వేళ.. సైన్యాన్ని మరింత పటిష్టపరిచేలా భారత్ కీలక ఒప్పందం చేసుకుంది. అమెరికా నుంచి అత్యాధునిక సాయుధ ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలు డీల్‌పై మంగళవారం భారత్ సంతకం చేసింది. ఈ డీల్ కింద మన ప్రభుత్వం మొత్తం 31 ఎంక్యూ9బీ డ్రోన్లను కొనుగోలు చేస్తోంది. వీటికి ప్రత్యేక క్షిపణులు, లేజర్ గైడెడ్ బాంబులను కూడా ఈ జనరల్ అటామిక్స్ సంస్థ సమకూర్చనుంది. ఈ మొత్తం 31 డ్రోన్లలో 15 నౌకాదళానికి, 8 సైన్యానికి, మిగిలినవి వాయుసేనకు కేటాయించనున్నారు. ఈ ఒప్పందం మొత్తం విలువ 3.5 బిలియన్ డాలర్లని తెలుస్తోంది.

### మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల

# షెడ్యూల్ విడుదల

**మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. అలాగే, వయనాడ్, నాందేడ్ లోక్‌సభ స్థానాలతో పాటు పలు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న 48 అసెంబ్లీ సీట్లలో ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది.**




**ఢిల్లీ:** దేశంలోని మరో రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను మీడియాకు వెల్లడించారు. మహారాష్ట్రలో ఒకే దశలో, ఝార?ండ్‌లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహారాష్ట్రలో నవంబర్ 20 (బుధవారం)న పోలింగ్ జరగనుండగా.. ఝార?ండ్‌లో నవంబర్ 13, 20 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 23న చేపట్టనున్నట్లు వెల్లడించారు.

**రెండు లోక్‌సభ, 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు...** అలాగే, దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు లోక్‌సభ, 48 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. కేరళలోని వయనాడ్, మహారాష్ట్రలోని నాందేడ్ లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు వేర్వేరు రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంతో పాటు 47 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న, నాందేడ్ లోక్‌సభ సీటుతో పాటు ఉత్తరాఖండ్‌లోని ఒక అసెంబ్లీ స్థానానికి నవంబర్ 20న పోలింగ్ నిర్వహించి నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

**మహారాష్ట్ర ఎన్నికల షెడ్యూల్...**

గెజిట్ నోటిఫికేషన్ జారీ: అక్టోబర్ 22
నామినేషన్ల స్వీకరణకు తుది గడువు : అక్టోబర్ 29
నామినేషన్ల పరిశీలన: అక్టోబర్ 30
నామినేషన్ల ఉపసంహరణ గడువు: నవంబర్ 4
పోలింగ్ తేదీ : నవంబర్ 20
ఓట్ల లెక్కింపు: నవంబర్ 23

"మహారాష్ట్రలో 36 జిల్లాల్లో మొత్తం 288 నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో 234 జనరల్ సీట్లు కాగా.. 25 ఎస్టీ, 29 ఎస్సీ స్థానాలు ఉన్నాయి. 2024 అక్టోబర్ 15 నాటికి మొత్తంగా 9.63 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 4.97 కోట్ల మంది పురుషులు, 4.66 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. 1.85 కోట్ల మంది 20-29 ఏళ్ల మధ్య వయసు ఉన్న యువ ఓటర్లు కాగా.. 20.93లక్షల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 1,00,186 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి " అని కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు.

**ఝార్ఖండ్ ఎన్నికల షెడ్యూల్..** ఝార్ఖండ్‌లో 24 జిల్లాల్లో 81 నియోజకవర్గాలు ఉండగా.. వీటిలో జనరల్ 44 సీట్లు కాగా, ఎస్టీ 28, ఎస్సీ 9 చొప్పున ఉన్నాయి. మొత్తంగా 2.6 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1.29 కోట్ల మంది మహిళా ఓటర్లు.. 1.31 కోట్ల మంది పురుష ఓటర్లు. 66.84లక్షల మంది యువ ఓటర్లు ఉండగా.. 11.84 లక్షల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారు. మొత్తం 288 మంది శాసన సభ్యులు ఉన్న మహారాష్ట్ర ప్రస్తుత అసెంబ్లీకి ఈ ఏడాది నవంబరు 26తో గడువు ముగియనుంది. అలాగే, 81 స్థానాలున్న ఝార?ండ్ శాసనసభ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగియనుంది. ప్రస్తుతం మహారాష్ట్రలో భాజపా, శివసేన, ఎన్సీపీ పార్టీలతో ఏర్పాటైన 'మహాయుతి' సంకీర్ణ ప్రభుత్వం అధికారంలో ఉండగా.. ఝార?ండ్‌లో జేఎంఎం-కాంగ్రెస్ పక్షాలతో కూడిన ప్రభుత్వం కొనసాగుతోంది.

# హైదరాబాద్‌లో మరో దారుణం..

**సాఫ్ట్ వేర్ ఉద్యోగినిపై ఆటోలో అత్యాచారం..!**

హైదరాబాద్ నగరంలో మరో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగినిపై ఆటో డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ దారుణ ఘటన సోమవారం అర్ధరాత్రి గచ్చిబౌలి ప్రాంతంలో జరిగింది.




తనపై జరిగిన అఘాయిత్యం గురించి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి గచ్చిబౌలి ప్రాంతంలోని ఆర్సీ పురంలో ఐటీ ఉద్యోగిని ఆటో ఎక్కింది. అర్ధరాత్రి 2.30 ప్రాంతంలో ఆమె ఎక్కిన ఆటో మసీద్ బండ ప్రాంతానికి చేరుకుంది. ఆ తర్వాత డ్రైవర్ దారి మళ్లించి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ ఆమెపై డ్రైవర్ ఆటోలోనే అత్యాచారం చేశాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.. అనంతరం ఆమెను మసీద్ బండ వద్దే వదిలేసి పోయాడని తెలిపింది. యువతి అమీర్‌పేటలోని ఓ నిర్మాణ సంస్థ కార్యాలయంలో పనిచేస్తుందని సమచారం.. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.. కాగా.. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో మహిళలపై అఘాయిత్యాలు, నేరాలు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

# ఏపీ లాసెట్ 2024 ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల..

**రేపట్నుంచి రిజిస్ట్రేషన్లు**

**అమరావతి :** ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లాసెట్ 2024 ప్రవేశాలకు కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ గంగాధర్ అక్టోబరు 14న షెడ్యూల్ విడుదల చేశారు. లాసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులంతా ఈ కౌన్సెలింగ్ పాల్గొనాలని ఆయన సూచించారు. లాసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకారం.. అక్టోబరు 16 నుంచి 20 లోపు కౌన్సెలింగ్, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కన్వీనర్ ప్రొఫెసర్ సత్యనారాయణ చెప్పారు. అక్టోబర్ 22 నుంచి 25 వరకు వెబ్ ఆప్షన్ల ద్వారా కళాశాలలు ఎంపిక చేసుకోవాలని, అక్టోబర్ 26న మార్పులు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అక్టోబర్ 28న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు 29, 30 తేదీల్లో ఆయా కళాశాలల్లో చేరాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయ కళాశాలాల్లో ప్రవేశాలకు సంబంధించి లాసెట్ 2024 నిర్వహించిన సంగతి తెలిసిందే. జూన్ 27వ తేదీన ఫలితాలు విడుదలైనప్పటికీ ఇప్పటి వరకూ కౌన్సెలింగ్ ప్రారంభించలేదు. గతేడాది కూడా లాసెట్ కౌన్సెలింగ్ నవంబర్‌లో ప్రారంభమైంది. ఆ ప్రకారంగా చూస్తే ఈసారి అక్టోబర్‌లోనే నిర్వహించడం కొంత ఊరటకలిగించే విషయమే. కాగా ఏపీ లాసెట్‌ను 19,224 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా అందులో 17,117 మంది ఉత్తీర్ణత సాధించారు. సాధారణంగా లాసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించాలంటే ఆయా కాలేజీలకు బార్ కౌన్సెల్ ఆఫ్ ఇండియా ఆమోదం తెలపాల్సి ఉంటుంది. రాష్ట్రంలో కొన్ని కాలేజీల అనుమతుల ప్రక్రియ కొనసాగడంతో షెడ్యూల్ విడుదలలో కొంత జాప్యం జరిగింది. మరోవైపు తెలంగాణలో లాసెట్ ప్రవేశాల ప్రక్రియ దాదాపు పూర్తైందని చెప్పవచ్చు. ప్రస్తుతం ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ జరుగుతోందక్కడ.




**పాఠశాల విద్యార్థులకు 'ప్రతిభ' పరీక్ష నోటిఫికేషన్ విడుదల...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 7, 10వ తరగతుల విద్యార్థులకు ప్రతీయేట ఎపిఫనీ సంస్థ నిర్వహించే ప్రతిభ అవార్డుల పరీక్ష ఈ ఏడాది కూడా నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రకటనను పాఠశాల విద్య డైరెక్టర్ విజయరామరాజు అక్టోబరు 14న విడుదల చేశారు. కోడ్‌తంత్ర సాంకేతికత సహాయంతో ఈ పరీక్ష నిర్వహిస్తారు. క్వశ్చన్ పేపర్ తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ఉంటుంది. ఈ పరీక్ష రెండు దశల్లో ఉంటుంది. ప్రిలిమ్స్‌లో 40 శాతం పైగా మార్కులు సాధించిన వారికి మెయిన్స్ పరీక్ష ఉంటుంది. రాష్ట్రస్థాయిలో పదో తరగతిలో ప్రథమ స్థానం పొందిన వారికి రూ.30 వేలు, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా రూ.25 వేలు, రూ.20 వేల చొప్పున నగదు బహుమతి ఇస్తారు. ఏడో తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేల చొప్పున అందజేస్తారు.

## అయ్యో దేవుడా.. మళ్లీ గజరాజుల ప్రతాపం..

**మరో రైతు బలి..**


**పీలేరు సమీపంలో ఏనుగుల గుంపు సంచారం రైతు ప్రాణాలను బలి తీసుకుంది. పీలేరు మండలం చిన్నగాండ్లపల్లి ఇందిరమ్మ కాలనీ సమీపంలో తిష్ఠ వేసిన 15 ఏనుగులు గుంపు మామిడి తోటకు కాపలాగా ఉన్న రైతు చిన్న రాజారెడ్డి పై దాడి చేసింది. ఏనుగుల దాడిలో చిన్న రాజారెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా,మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏనుగుల దాడికి గురై మృతి చెందిన చిన్న రాజారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరామర్శించారు.**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్య రోజు రోజుకు తీవ్రతరం అయ్యింది. రైతులకే కాదు ఏనుగుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారింది. పంట పొలాలను ధ్వంసం చేయడమే కాదు రైతుల ప్రాణాలను బలి తీసుకుంటున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. అడవిని వదిలి గుంపులు గుంపులుగా జనావాసాల్లోకి చొచ్చుకొస్తున్న ఏనుగు గుంపు పీలేరులో మరో రైతును పొట్టన పెట్టుకుంది. గజరాజులు చిత్తూరు జిల్లా రైతులకు గుబులు పుట్టిస్తున్నాయి. ఏనుగుల సమస్య రైతాంగానికి అతి పెద్ద సమస్యగా మారింది. పంట పొలాల్లోకి వెళ్లాలంటేనే భయపెడుతున్నారు. శేషాచలం అడవులు, కౌండిన్య అభయారణ్యంతో పాటు చిత్తూరు జిల్లాకు ఇరువైపులా ఉన్న తమిళనాడు కర్ణాటక అటవీ ప్రాంతాల నుంచి వస్తున్న ఏనుగులు పంట నష్టం, ప్రాణ నష్టాన్ని మిగుల్చుతున్నాయి. వ్యవసాయ పనిముట్లు, బిందు సేద్యం పరికరాలతో పాటు బోరు బావులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేస్తున్న ఏనుగులు ప్రమాదాలకు కూడా గురి అవుతున్నాయి. మరోవైపు దాడులకు దిగుతున్నాయి. దీంతో ప్రాణ నష్టం కలుగుతోంది. పీలేరు సమీపంలో ఏనుగుల గుంపు సంచారం రైతు ప్రాణాలను బలి తీసుకుంది. పీలేరు మండలం చిన్నగాండ్లపల్లి ఇందిరమ్మ కాలనీ సమీపంలో తిష్ఠ వేసిన 15 ఏనుగులు గుంపు మామిడి తోటకు కాపలాగా ఉన్న రైతు చిన్న రాజారెడ్డి పై దాడి చేసింది. ఏనుగుల దాడిలో చిన్న రాజారెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా,మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏనుగుల దాడికి గురై మృతి చెందిన చిన్న రాజారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ఆయన భరోసానిచ్చారు. ఏనుగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్న ఎమ్మెల్యే తెలిపారు. పీలేరుకు సమీపంలోనే ఏనుగుల గుంపు సంచరిస్తుండడంతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో కలిసి ముందుకెళ్లాలి: రాజ్‌నాథ్‌సింగ్

**(మొదటిపేజి తరువాయి)** జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. "కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి" అని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. "మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతున్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



# చేతుల శుభ్రతతోనే ఆరోగ్యం



**మహానంది అక్టోబర్ 15 సూర్య న్యూస్:** చేతుల శుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీ హెచ్ ఈఓ హుస్సేన్ రెడ్డి అన్నారు. ప్రపంచచేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సలీం, పి హెచ్ ఎన్ అమీనా బీ, విజయ్, ఆరోగ్య కార్యకర్త భార్గవి, ఆశకార్యకర్తలు నాగేశ్వరి, జయమ్మ ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విషవాయువు వాంతి విరోచనాలతో గిరి ప్రజలు





**అరకులోయ అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలో ని మాడగడ గ్రామ పరిధిలో నీరు పొల్యూషన్ వల్ల గ్రామంలో ఉన్న ప్రజలకు వాంతులు విరోచనాలతో ఇబ్బందులు పడుతున్నారు. మాడగడ. పీ. హెచ్ , ద్వారా మాడగడ గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి మాడగడ పి. హెచ్. సి. సింబ్బంది తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూన్నా వారికి సరియైన వైద్యం అందించాలని ప్రభుత్వంని కొరుకుతూన్నారు.

**చికిత్స పొందుతూన్నా వారి వివరాలు:–** జల్ల అప్పలస్వామి 50 సం,గుంజీడి మహేష్ 40సం,దాడి రాజారావు 43సం,గుంజీడి గ్రీష్మ 18"సం, అంగతమిడి,భవనీ 22సం, పెలమల రమేష్ 35 సం,గుంజిడి,లలీత 22 సం, అంగతమిడి,ప్రిన్స్ 5సం,రాములమ్మ, 25సం సాగర వెంకట లక్ష్మి,30సం,10.మండ్యికేడి, బుజ్జీబాబు 28సం" ఒక్కరి పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖపట్నం కే.జీ. హెచ్.కు తరలించారు.

## పంట పొలాలను పరిశీలించిన అధికారులు

**పామిడి అక్టోబర్15 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకొని పొలం పిలుస్తుంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు మంగళవారం పామిడి మండలం కళాపురం జి కొట్టాల అగ్రికల్చర్ అధికారి లీలా వసుంధర ఆధ్వర్యంలో రైతులు పత్తి పంట లో పురుగు నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తో పాటు వేరుశనగ జొన్న తగిన జాగ్రత్తలు తీసుకుంటే రైతులకు లాభసాటిగా ఆదాయం వస్తుందన్నారు ఎందుకంటే రైతుల కోసమే అగ్రికల్చర్ అధికారులు ఎక్కడైనా సమస్యలు ఉంటే సమాచారం ఇస్తే స్పందించి తగు జాగ్రత్తలు తీసుకుంటే అందరికీ బాగుంటుందని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు చిరంజీవి రామాంజనేయులు రైతులు బాల రెడ్డి సంజీవరెడ్డి నల్లప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### తొమ్మిదో తరగతి పాఠ్యాంశముగా...

## ద్వారబంధాల చంద్రయ్య జీవిత చరిత్ర

**దేవరపల్లి అక్టోబర్ 15 సూర్య న్యూస్** రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక సినిమాఆటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ని రాజమండ్రిలో కలిసి గోదావరి



జిల్లాల మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధుడు 1879 రంప విప్లవ తిరుగుబాటు నాయకుడు అల్లూరి సీతారామరాజు కంటే ముందే ఐదు రాష్ట్రాలలో స్వాతంత్ర సమరోద్యమాన్ని మొదలుపెట్టిన ద్వారబంధాల చంద్రయ్య పుస్తకాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేషకి సోమవారం నాడు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గోపాలపురం ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు,రాజమహేంద్రవరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనాలు అదేవిధంగా ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో ముందుండి నడిపించే వ్యక్తి దేశిరెడ్డి బలరాం నాయుడు ద్వారబంధాల చంద్రయ్య జాతీయ యువజన సంఘం ఉపాధ్యక్షులు మధు అనిశెట్టి ద్వారకాతిరుమల జనసేన పార్టీ నాయకులు కరగల్ల శ్రీను చిలుకూరి ఫణి మంత్రి కి ద్వార బంధాల చంద్రయ్య పుస్తకాన్ని అదేవిధంగా ద్వారబంధాలు చంద్రయ్య జీవితచరిత్రను రాష్ట్రవ్యాప్తంగా తెలిసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలైన జంగారెడ్డిగూడెం గోపాలపురం పోలవరం కుక్కునూరు ఏలూరుపాడు భద్రాచలం బురదకోట గోదావరి పరిసర ప్రాంతాలలో ద్వారబంధాల చంద్రయ్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని వార బంధాల చంద్రయ్య గిరిజన ప్రజల కోసం స్వాతంత్ర ఉద్యమాన్ని అల్లూరి సీతారామరాజు కంటే 50 సంవత్సరాల ముందే ఏవిధంగా మొదలుపెట్టారు ఆయన స్వతంత్ర ఉద్యమంలోని ముఖ్యమైన ఘట్టాలను అందరికీ తెలిసే విధంగా ఆయన ఘనతను చాటి చెప్పాలని ద్వారబంధాల చంద్రయ్య వనాన్ని ఏర్పాటు చేయాలని వినపట్టి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు దుర్గేష్ ఈ విషయాన్ని ఖచ్చితంగా ఇప్పుడు జరగబోయే క్యాబినెట్ సమావేశాల్లో ప్రస్తావిస్తానని ద్వారబంధాల చంద్రయ్య కి సముచిత స్థానం తగిన గౌరవం వచ్చే విధంగా ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వద్దకు కూడా తీసుకువెళ్లి ఆయనకి ద్వార బంధాల చంద్రయ్య పుస్తకాన్ని అందజేస్తానని తెలియజేశారు. ఐదు సంవత్సరా లుగా ద్వారబంధాల చంద్రయ్య జాతీయ యువజన సంఘం సభ్యులు పడ్డ కష్టాన్ని అదేవిధం గా వారు బంధాల చంద్రయ్య జీవితచరిత్రను పాఠ్యాంశంగా తొమ్మిదో తరగతిలో పెట్టించడానికి ప్రశంసిస్తూ ఈ విషయం మీద రానున్న రోజుల్లో కచ్చితంగా సమావేశాన్ని ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా మంత్రివర్యులు హామీ ఇవ్వడం జరిగింది.

# చెత్త వేస్తుంది ఎవరు బాధ్యత లేదా..!

### డ్రయిన్ పై ఉన్న ఆక్రములను తొలగించాలి...ర్యాలీ పంచాయతీ లో పిర్యాదు







**ఆత్రేయపురం అక్టోబర్15 సూర్య న్యూస్:** చెత్త వేసే వారిపై చర్యలు తీసుకుని ప్రజలు అనారోగ్య బారిన పడకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి కృష్ణ కు సోమవారం ఎం లక్ష్మణరావు ఫిర్యాదు చేశారు. ర్యాలీ హైస్కూల్ పరిధిలో విద్యార్థులు వెళ్లే దారిలో కొంతమంది బాధ్యత లేకుండా అనేక రకాల వ్యర్థాలు చెత్తను వేస్తూ వివిధ రోగాలకు కారణం అవుతున్నారని ఎం లక్ష్మణరావు పేర్కొన్నారు. ఈ విషయంపై ర్యాలీ పంచాయతీ కార్యదర్శి కృష్ణకు ఫిర్యాదు చేసి చెత్త వేసిన చోటును చూపించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిత్యం విద్యార్థులు హై స్కూల్ కి వెళ్లే దారి అని ఈ చెత్త వేయడం వల్ల వర్షం కురిస్తే ఆ చెత్త కుళ్ళి దుర్వాసన వచ్చి అనేక వ్యాధులు వస్తున్నాయన్నారు. అలాగే పంచాయతీ భూమి రోడ్డుకు ఆనుకుని ఉన్న కొంత స్థలం ఒక ఆసామి సుమారు 20 సెంట్లు, స్థలం ఆక్రమించి, కంచ కట్టడం జరిగిందన్నారు . ఈ దారిలోని మలుపు ఉందని పలు వాహనాలు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ స్థలంపై చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాక ఆ సెంటర్ లోనే మలవిసర్జన చేయడం చెత్తాచెదారాలు అక్కడే వేయడంతో దుర్వాసన వెదజల్లు తుందన్నారు. అలాగే డ్రయిన్ ఆక్రమణకు గురై మూర?నీరు నిలవ ఉండడం వర్షం వచ్చినప్పుడు నీరు లాగకపోవడం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, డ్రయిన్ పై ఉన్న అక్రమాలను తొలగించాలని లక్ష్మణరావు కోరారు. స్పందించిన సెక్రటరీ కృష్ణ పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆ చుట్టుపక్కల ఉన్న హొటల్, ఫ్యాన్సీ షాపులు, ఇలాంటి వారు ఎవరైనా చెత్త వేసే వ్యక్తులు ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అక్కడున్న వారితో మాట్లాడారు. పంచాయతీ అధికారులు ఎంతో ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపట్టి వీధి వీధికి చెత్త ట్రాక్టర్లను పారిశుద్ధ కార్మికులను నిర్మించి చెత్త సేకరిస్తున్న ,కొంతమందికి బాధ్యత లేకుండా వారు వచ్చినప్పుడు చెత్త వెయ్యకుండా విద్యార్థులు నడిచే మార్గంలో వెయ్యడం దురదృష్టకరమన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత ఇటువంటి పరిసరాలలో చెత్త వేసినట్లు ఎవరైనా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### నూతన హొళగుంద తహసిల్దార్ కే.సతీష్‌ను

## సన్మానించిన వీఆర్ఏలు

**హొళగుంద అక్టోబర్ 15 సూర్య న్యూస్:** నూతన తహసిల్దారుగా కే.సతీష్ కుమార్ కు ఆదేశాలు రావడంతో ఆయన సోమవారం హొళగుంద తహశీల్దార్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దారు కె సతీష్ ను వీఆర్ఏ (గ్రామ తళారులు) లు ఆయనకు శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు మూకప్ప ,భీమేష్, రంగన్న, నరసమ్మ, గ్రామస్తులు పంప, తదితరులు పాల్గొన్నారు





**హొళగుంద తహశీల్దార్ ను ముస్లిం మైనారిటీ నాయకులు...**

హొాళగుంద నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కే సతీష్ కుమార్ ను తెదేపా ముస్లిం మైనారిటీ నాయకులు తాసిల్దారును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. కూటమి ప్రభుత్వంలో గతంలో ఇక్కడే పని చేసిన తహశీల్దార్ సతీష్ తిరిగి మళ్లీ తాసిల్దారుగా మరొకసారి తమ గ్రామంలో బాధ్యతలు చేపట్టడం తమకు ఎంతో ఆనందంగా ఉందని వారు తాసిల్దారును కలిసి అభినందించారు. అంతేకాకుండా నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు రైతులకు ఎలాంటి లాభా పేక్ష లేకుండా సేవలు అందించడానికి సిద్ధంగా ఉంటానని తహసిల్దారు సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ తెదేపా కన్వీనర్ వీరన్న గౌడ, ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ సుభాన్, మైనారిటీ యువ నాయకుడు మోయీన్, వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ జాకీర్, నాయకులు అతఉర్రహ్మాన్,జుమ్మా సలీం,అల్తాఫ్,బెణకప్ప, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి దాయకం కలాం జీవితం

**మహానంది అక్టోబర్ 15 సూర్య న్యూస్:** స్ఫూర్తి దాయకం కలాం జీవితం తాను కన్న కలలను సాకారం చేసుకొని భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నిత్య కృషీవలుడు డా.ఏపిజే అబ్దుల్ కలాం అని యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఫీర్ బాష తెలిపారు. మంగళవారం అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని యం.తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, స్కౌట్ విద్యార్థులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కలాం జీవితం – యువతరానికి స్ఫూర్తి" అనే అంశంపై తెలుగు ఉపాధ్యాయుడు డా.నీలం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన కలాం జీవితం విద్యార్థులకు, నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. అపజయాల మీద నుంచి ఎదగడం నేర్చుకున్న కలాం భారత రక్షణ రంగ బలోపేతానికి కృషి చేసి క్షిపణి పితామహుడుగా కీర్తించబడ్డారు. సమాజానికి కలాం చేసిన సేవలను స్ఫూర్తిగా పొంది ప్రతి విద్యార్థి ముందడుగువేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతాప రెడ్డి, కృష్ణమూర్తి, అసిఫాభాను, మౌనిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన MPDO

### పల్లె పండుగ లో పది లక్షలతో సిమెంట్ రోడ్డు మంజూరు

**గోనెగండ్ల అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలోని అలావాల గ్రామంలో సీసీ రోడ్డు కు భూమి పూజ చేసిన మండల అభివృద్ధి అధికారి మాణీ మంజరి భూమి పూజ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించిన పల్లె పండుగ వారోత్సవాలు సందర్భంగా గ్రామంలో 10లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు కావడం తో సర్పంచ్ భాషా , పంచాయతీరాజ్ ఏ ఈ శంకర్,పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు భూమి పూజ చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుంచి సంక్షేమానికి అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ రోజుల్లోనే ప్రజల నుంచి మంచి స్పందన పొందారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు టిడిపి నాయకులు డ్రైవర్ నూర్, కురువా శ్రీనివాసులు, దుబ్బ ఖాసీం, ఓబులేష్, పాల్గొన్నారు.



### లారీ యజమానులకు

## సమాన పని కల్పించండి

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 15 సూర్య న్యూస్** కాకినాడ లారీ యజమానుల అసోసియేషన్లో అందరికీ సమాన పని కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని లారీ యజమానులు కోరారు. మంగళవారం కాకినాడ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అసోసియేషన్ కు చెందిన కొందరు లారీ యజమానులు నిరసన వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టులో ఎగుమతి దిగుమతులు బాగా తగ్గాయని అందువల్ల తమకు ఉపాధి కరువై చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. అలాగే తమ సభ్యుల అనుమతులు లేకుండా ఒక యూనియన్ ఎంపిక జరిగిందని అది తమ నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో దాన్ని తిరిగి రద్దుచేసి తిరిగి ఎన్నికలు నిర్వహించేలా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు), కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)లను కోరామన్నారు. ఈ యూనియన్ లో కొందరు సభ్యులు గతంలో అసోసియేషన్ కు చెందిన నగదును దుర్వినియోగానికి పాల్పడి అవకతవకలు చేశారని వారు చెప్పారు. దీనిపై నానాజీ వారం రోజుల్లో మంచి నిర్ణయం తీసుకుంటామని చెప్పారన్నారు. కాకినాడ అసోసియేషన్ పై సుమారు పదివేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని అందువల్ల ఈ సమస్యపై శ్రద్ధ వహించాలని కోరారు. ఇదే యూనియన్ కొనసాగితే తాము రూరల్ లో వేరే యూనియన్ పెట్టేందుకు సిద్ధంగాఉన్నామని వారుచెప్పారు. అటువంటివి ఏమి రాకుండా ఇద్దరు ఎమ్మెల్యేలు ఈ సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లారీ యాజమానులు కడియాల అంజిబాబు, గూడవల్లి మృత్యుంజయరావు, గుమ్మెళ్ల సత్తిబాబు, శేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధితో దేశాభివృద్ధి

### పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం అక్టోబర్15 సూర్య న్యూస్:** పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని అందుకే గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం ఉచ్చిలి,వసంతవాడ,తాడిపూడి,కట్టుంగ,ఆత్రేయపురం గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల కార్యక్రమంలో సత్యానందరావు పాల్గొనారు. ఆత్రేయపురం గ్రామం కుమ్మరగూడెంలో 18 లక్షల రూపాయలతో అలాగే పెదపేటలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన చేశారు. ఉచ్చిలి గ్రామం జంగాలపేటలో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న శంకుస్థాపన మరియు వసంతవాడ గ్రామం ఎస్ సి కాలనీలో 17 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు,డ్రైన్ కు శంకుస్థాపన చేశారు. తాడిపూడి గ్రామంలో శెట్టిబలిజ ఏరియాలో 30 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు,డ్రైన్ కు శంకుస్థాపన అలాగే కట్టుంగ గ్రామంలో 20 లక్షల రూపాయలతో వాటర్ ట్యాంకు వద్ద నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండవ రోజు పల్లె పండుగ కార్యక్రమం విజయవంతంగా సాగిందని తెలిపారు. గత జగన్ ప్రభుత్వ పాలన వైఫల్యాలతో గ్రామాలు అభివృద్ధి లేక విలవిలలాడాయని నేడు పండుగలా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఈ అభివృద్ధి ఆరంభం మాత్రమేనని రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో గ్రామాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), ముళ్ళపూడి భాస్కరరావు, లోల్ల సర్పంచ్ కాయల జగన్నాధం, కంఠంశెట్టి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ లు, ఎంపీడీవో వెంకట రామన్, ఎం.పి.టి.సి.లు, జెడ్.పి.టి.సి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య
బుధవారం 16 అక్టోబర్, 2024

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

**కలాం అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడవాలి**

**పార్వతీపురం అక్టోబర్ 15 సూర్య న్యూస్ :** భారత రత్న, మాజి రాష్ట్రపతి, క్షిపణి శాస్త్ర వేత్త డా.ఏపీ.జె . అబ్దుల్ కలాం 93 వ జయంతి సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వృద్ధమిత్ర కోఆర్డీనేటర్ కె. కృష్ణమూర్తి ( హెచ్.సి 1273) పార్వతీపురం మండలం, డోకిశిల పంచాయతి, తేలు నాయుడువలస మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆంగ్లం, తెలుగు చూచిరాత పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు,మెన్డర్స్ ప్రధానోపాధ్యాయులు వీరమల్లు వెంకట రావు ఆధ్వర్యంలో పంపిణి చేశారు. అలాగే గ్రామంలోని వృద్దులకు, దివ్యాంగులకు రగ్గులు పంపిణి చేశారు. అనంతరం కృష్ణమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు చిన్నతనం నుంచే లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని అందుకు డా.ఏపీ.జె . అబ్దుల్ కలామ్ జీవిత చరిత్ర, ఆయన సాధించిన విజయాలే ఉదాహరణ అని తెలిపారు. కలాం అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడిచి దేశానికి, కన్న తల్లితండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మామిడి శ్రీనివాసు రావు, వానపల్లి చంద్ర శేఖర్ రావు , పాటశాల కమిటీ ఛైర్పర్సన్ రావి పల్లి దేవి , వెంకట్రావు, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.





## డాక్టర్ కలామ్ కు ఎమ్మెల్యే
# తాతయ్య నివాళులు

**జగ్గయ్యపేట ఆక్టోబర్ 15 సూర్యన్యూస్** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ 93వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్లో ఉన్న కలాం విగ్రహానికి స్థానిక నేతలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ భారత 11వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త ఒక సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ ప్రజ్ఞ పాటవాలతో భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుపొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి అని ఆయన చేసిన బోధనలు భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శనం చేస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు,పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, గింజుపల్లి వెంకట్రావు,గొట్టే నాగరాజు, సామినేని మనోహర్, పొట్టపొంగు బాబురావు,పూసల పుల్లారావు, దువ్వల రామకృష్ణ,బాబ్జి, షేక్ అక్బర్, కాశినీడి బుజ్జిబాబు, గింజుపల్లి కృష్ణ, నంద్రు ప్రసాద్, పల్లె కంటి దాసు, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, బోదాటి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి
# బ్రహ్మోత్సవాలు

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు ప్రత్యేక ఆహ్వానం తెలియజేసిన డిప్యూటీ కమిషనర్ చక్రధర్**

**ఆత్రేయపురం అక్టోబర్15 సూర్య న్యూస్:** ఏడువారాల వెంకన్న బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు 21వ తారీకు నుండి 29 తారీకు వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయని ఆలయ డిప్యూటీ కమిషనర్ చక్రధర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా కొత్తపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు కి మంగళవారం ఆహ్వానిక పత్రిక అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం డిప్యూటీ కమిషనర్ తెలిపారు.



## భారీ వర్షాల కారణంగా పలు గ్రామాలు సందర్శించిన
# తహశీల్దార్ వై నాగరాజు

**దుత్తలూరు అక్టోబర్ 15 సూర్య న్యూస్** గత మూడు రోజులుగా తుఫాను ప్రభావం వలన జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా, దుత్తలూరు మండలం లోని పలు గ్రామాల్లో తాహశీల్దార్ వై నాగరాజు మంగళవారం పర్యటించారు. ఈ క్రమంలో నర్రవాడ ఎస్టీ కాలనీ లోని ప్రజలను సందర్శించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఎవ్వరూ కూడా భయ పడవద్దని, ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. అదేవిదంగా వర్షాలు ఎక్కువగా కురిసి ప్రజలకు ఏదైనా ఇబ్బంది కలిగే అవకాశం ఉందంటే ప్రతి ఒక్కరిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేసి అన్నీ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు .అలాగే ముందు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అత్యవసరమైతే తప్ప ఎవ్వరూ కూడా బయటకి రావద్దని ఈ సందర్భంగా తెలియజేశారు.



# హంద్రీ నీవా కు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేయాలి

**మండలంలోని పైతట్టు గ్రామాలకు సాగునీరు ఇవ్వాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్**

**దేవనకొండ అక్టోబర్ 15సూర్య న్యూస్** హంద్రీ నీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి మండలంలోని పైతట్టు గ్రామాలకు సాగు నీరు ఇచ్చి రైతంగాన్ని ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, జిల్లా నాయకులు బి.వీర శేఖర్ లు డిమాండ్ చేశారు. మండలంలోని కోటకొండ గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పైభాగాన హంద్రీనీవా నీళ్లు సమృద్ధిగా పారు తున్న మండలంలోని సగానికి పైగా గ్రామాల్లో నిత్యం కరువు నెలకుంటుందని కరువు పరిష్కారంగా నిర్దేశించబడ్డ హంద్రీనీవాను పాలకులు, ప్రభుత్వాలు సద్వినియోగం చేసుకోవడం లేదని గత రెండు మూడు సంవత్సరాలుగా రైతులను కలుపుకొని సిపిఎం పార్టీ పాలకుల మీద ఒత్తిడి ఎత్తు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిందని అయిన ఆయా ప్రభుత్వాల పెద్దలు దగ్గర ముందు చెవిటి వారి ముందు శంఖం ఊదినట్లు రైతుల గోస ఉందని పేర్కొన్నారు. రైతు శ్రేయోభిలాషులు గా పాలక పార్టీలు నిరూపించుకోవడానికి మండలంలో సాగునీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండలంలోని చెరువుల అన్నింటికీ హంద్రీనీవా ద్వారా నీరుమల్లించాలని, పంట కాలువల నిర్మాణం త్వరితగతిన చేపట్టి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని కోరారు. గ్రామ శాఖ మహాసభ సందర్భంగా నూతన గ్రామ కార్యదర్శిగా సూరి, సంజన్న ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు అస్లాం భాష, మహబూబ్ బాషా, కౌలుట్ల, సుభాన్ , మినల్లా ,అనిల్ కుమార్, రామాంజనేయులు, మహబూబ్ బాషా, రఫీ, ఉపసర్పంచ్ కౌలుట్ల తదితరులు పాల్గొన్నారు.






## విద్యారంగ సమస్యల పరిష్కారానికి...
# ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**మండల విద్యారంగ సమస్యలపై కర్నూలు ఎంపీ పంచలింగాల నాగరాజుకు మాజీ ఎంపిటిసి నరసరావు వినతి పత్రం**

**కర్నూలు /దేవనకొండ అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండలంలోని విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కర్నూలు ఎంపీ పంచలింగాల బస్తిపాటి నాగరాజును దేవనకొండ మాజీ ఎంపీటీసీ ఎం. నరసారావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కర్నూలు ఎంపీ స్వగ్రామం పంచలింగాల నందు ఎంపీ తో విద్యారంగ సమస్యల పరిష్కారంపై వినతిపత్రం అందజేసి చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా లో అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. దేవనకొండ మండలంలో ఇప్పటిదాకా మోడల్ స్కూల్ ఏర్పాటు కోసం గత పాలకులు ఏమాత్రం చర్యలు చేపట్టకపోవడం వల్ల మెరుగైన విద్య కోసం సుదూర ప్రాంతాలకు అధిక వ్యయ ప్రయాసలకోర్చి చదువుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. కావున మోడల్ స్కూల్ ఏర్పాటు అంశంపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అనేక ఏళ్లుగా మండల కేంద్రంలో (డిఎన్టి హాస్టల్) ప్రభుత్వ బాలుర వసతిగృహం ఉన్నప్పటికీ అదనపు గదులు,కనీస వసతులు లేని కారణంగా, కరోనాకాలంలో మూతబడిన హాస్టల్ ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు. అలాగే బాలిక విద్య అభివృద్ధి కోసం బాలికల వసతిగృహాన్ని ఏర్పాటుకు సహకరించాలన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే బాలుర ఇంటిగ్రేటెడ్ హాస్టల్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యారంగా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరారు. గత పాలకుల వైఫల్యం కారణంగా విద్యారంగ అభివృద్ధి పూర్తిగా వెనుకబాటుకు గురికావడం జరిగిందని ఇప్పటికైనా తమరు దేవనకొండ మండలం పై ప్రత్యేక చొరవ తీసుకొని మోడల్ స్కూల్ ఏర్పాటు కోసం, (డిఎన్టి హాస్టల్) ప్రభుత్వ బాలుర వసతిగృహం పునరుద్ధరణ కోసం, ప్రభుత్వ బాలికల వసతి గృహ ఏర్పాటు కోసం తగు చర్యలు తీసుకుంటారని వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.





## అబ్దుల్ కలాం ఆదర్శంగా విద్యార్థులు విజయాలు సాధించాలి

**ఆత్రేయపురం అక్టోబర్ 15 సూర్య న్యూస్:** రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో పీఎంశ్రీ పాఠశాల నందు ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఇన్చార్జ్ హెచ్ఎంకే ఈశ్వర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సి.ఎం.ఓ.బీవీవీ సుబ్రమణ్యం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పూలమాలలతో అబ్దుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. మన మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను, పేదరికం నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగి శాస్త్రవేత్తగా, రచయితగా మన దేశానికి వన్నెతెచ్చారన్నారు. పిల్లలు ఆయన్ని ఆదర్శంగా తీసుకోని పట్టుదల ఏకాగ్రతతో విజయాలు సాధించాలని కోరారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. శ్రీనివాసరాజు , ఎస్ఎంసి చైర్ పర్సన్ మారే సుబ్బయమ్మ , సీఆర్పీలు మారే శ్రీనివాసు, రాజబాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పల్లె ప్రగతి కోసమే పల్లె పండగ

**గ్రామాల అభివృద్ధి, సంక్షేమం ఒక్క కూటమి ప్రభుత్వంకే సాధ్యం**

**పల్లె పండగ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 15 సూర్య న్యూస్** పల్లె ప్రగతి కోసమే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మిగనూరు శాసన సభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. నందవరం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 14 నుండి 20 వరకు ఏడు రోజుల పాటు జరిగే వారోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. ప్రజలకు మంచి చేయాలని మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు తీసుకున్న నిర్ణయం ఈ ప్రగతికి అండగా పల్లెలకు పండుగ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలల సమయంలోనే ఎంతో అభివృద్ధి చేసిందని ఆయన అన్నారు. జల జీవన్ మీషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేస్తామని, అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పల్లె పండుగ – పంచాయతీ వారోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసిందని తెలిపారు. గత వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌలిక సదుపాయాలుకు నోచుకోక అధ్వాన పరిస్థితికి చేరుకుందన్నారు. గ్రామాల్లో తాగునీటి, విద్యుత్తు, రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలు ఎదుర్కొన్నారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పనులకు పరుగులు పెట్టిస్తామంటూ తెలిపారు. పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. గ్రామంలో సీసీ రోడ్లు, గోకులాలకు భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు, మండల అధికారులు, కూటమి పార్టీ ల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూకల నరేష్ రెడ్డి అందరివాడు: ఎంపీ రవిచంద్ర

**బిఆర్ఎస్ నాయకులతో కలిసి నివాళులు**

**వరంగల్ /మరిపెడ అక్టోబర్ 15సూర్య న్యూస్** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్,మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకరరావు,సత్యవతి రాథోడ్,రెడ్యా నాయక్ తదితర ప్రముఖులతో కలిసి దివంగత నేత నూకల నరేష్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన నరేష్ రెడ్డి దశదిన కర్మకాండ మంగళవారం ఆయన స్వగ్రామం మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ప్రకాష్,మాజీ మంత్రులు హరీష్ రావు, దయాకరరావు సత్యవతి రాథోడ్,రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో పాటు నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. నరేష్ రెడ్డి కుమారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించారు,ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అలాగే, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్,పెద్ది సుదర్శన్ రెడ్డి,రసమయి బాలకిషన్,మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు రావుల శ్రీధర్ రెడ్డి,అంగోతు బింధు తదితరులు నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలుజల్లి నివాళులర్పించారు.





## భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని విధాలా
# ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలి

**నగరంలో హంద్రీ, తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**







**కర్నూలు అక్టోబరు 15 సూర్య న్యూస్** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని విధాలా ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని జొహరాపురం బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్న హంద్రీ నదిని, అనంతరం పాతబస్తీ లోని రాఘవేంద్ర స్వామి మఠం వెనుక ఉన్న తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా జొహరాపురం బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్న హంద్రీ నదీ ప్రవాహాన్ని పరిశీలించారు. ఒకవేళ భారీ వర్షాలు వస్తే ఎన్ని క్యూసెక్కుల మేర నీరు వచ్చే అవకాశం ఉంటుంది, ఏఏ ప్రాంతాలు ప్రభావితం అవుతాయి అన్న వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 5 లక్షల క్యూసెక్కుల నీరు వస్తే కొన్ని ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రస్తుతం 60 వేల క్యూసెక్కులు మాత్రమే ఉందని అధికారులు తెలిపారు. మ్యాపు ద్వారా ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం జిల్లాలో అల్పపీడనం ప్రభావం అంతగా లేదని, అయినప్పటికీ అధికారులు అప్రమత్తంగా ఉండి, పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఇరిగేషన్, మున్సిపల్ కమీషనర్, కర్నూలు ఆర్డీఓ లను ఆదేశించారు. హంద్రీ నదీ చుట్టూ ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ అంశంపై చర్చించేందుకు ఇరిగేషన్,మున్సిపల్ కమీషనర్, కర్నూలు ఆర్డీఓలతో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పాతబస్తీలోని రాఘవేంద్ర స్వామి మఠం వెనుక ఉన్న తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట కర్నూలు మున్సిపల్ కమీషనర్ ఎస్.రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు అర్బన్ తహసీల్దార్ వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అబ్దుల్ కలాం జీవితం స్ఫూర్తి దాయకం

**జగ్గయ్యపేట ఆక్టోబర్15 సూర్యన్యూస్** ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి




ఇంటూరి రాజగోపాల్ (చిన్న), స్థానిక పార్టీ నాయకులతో కలిసి జగ్గయ్యపేట పట్టణంలో కోదాడ రోడ్డులో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ పేపర్ బాయ్ గా జీవితాన్ని ప్రారంభించి మిసైల్ మ్యాన్ గా భారత రాష్ట్రపతిగా ఎన్నో సేవలందించారని విద్యార్థులు అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు, అట్టడుగు స్థాయి నుంచి భారత రాష్ట్రపతిగా, అద్భుత శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి ఎనలేని సేవలు అందించి ఎందరికోస్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ వట్టేం మనోహర్, వర్క్ బోర్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జుబేరు,విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబురి రవి,రాష్ట్ర ఎస్టీ సేల్ ఉపాధ్యక్షులు బద్దు నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజ్ చాపల వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ నరసింహారెడ్డి,వెంకటేశ్వరరావు, ముచ్చింతాల శీను, ఉపేందర్ రెడ్డి, మెట్లు ఏడుకొండలు, వేముల విజయ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలు మరువరాదు

**అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం: శకుంతల రాయలసీమ**

**కర్నూలు అక్టోబర్ 15సూర్య న్యూస్** దేశ సౌభాగ్యం కోసం, శాస్త్రా సాంకేతిక రంగం అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుల సేవలు ఎప్పటికి మరువరాదని అందులో



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ కార్యదర్శి, రాయల సీమ శకుంతల అన్నారు. మాజీ రాష్ట్ర పతి ఏపీజే అబ్దుల్ కలాం 102వ జయంతి పురస్కరించుకొనిఅశోక్ నగర్ లోని పట్టణ మహిళా వసతి గృహంలో మంగళవారం రాయలసీమ శకుంతల ఏ పి జే అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా రాయలసీమ శకుంతల మాట్లాడుతూ అబ్దుల్ కలాం మంచి మేధావి, నీతి, నిజాయితీ కి మారు పేరు, గొప్ప రాజనీతిజ్ఞుడు, అట్టడుగు నుండి దేశ రాష్ట్ర పతిగా ఎన్నికయ్యార న్నారు దేశానికి మార్గదర్శకుడిగా ఎదిగాడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం మేనేజర్ లతాశ్రీ , నిరాశ్రయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చిరుత పాదముద్రలు

**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 15సూర్య న్యూస్** అడవుల్లో ఉండాల్సిన వన్య మృగాలు. తరచూ జనావాసాల్లోకి వస్తున్నాయి. ప్రజల్ని హడలెత్తిస్తున్నాయి. జీవాలు,



మనుషులపై దాడులు చేస్తున్న ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల రోజుకో చోట చిరుతల దర్శనంతో జనం హడలెత్తి పోతున్నారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. పంట పొలాల్లో చిరుత పాదముద్రలు చూసిన రైతులు, కూలీలు భయాందోళనలకు గురవుతున్నారు. దీంతో సమీప గ్రామాల్లోని జనం అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచిస్తున్నారు. తాజాగా జూలూరుపాడు అటవీ రేంజ్ సరిహద్దు ప్రాంతంలోని మున్యాతండా, భద్రుతండా గ్రామాల సమీపంలోని పంట పొలాల్లో చిరుత పులి సంచరిస్తోందని గ్రామస్తులు అంటున్నారు. మున్యాతండాలో ఓ రైతు పొలం వద్ద కాపలా కోసం కుక్కను కట్టేసి ఉంచగా, చిరుత దాన్ని కొంతదూరం ఈడ్చుకుని వెళ్లిందని స్థానికు లు చెబుతున్నారు. పొలంలో పాదముద్రలు పొలాల్లో చిరుత అడుగు జాడలు కనిపించాయంటూ స్థానికులు, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ మేరకు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా జూలూరుపాడు ఎఫ్ఆర్వో ప్రసాద్ రావు బృందం స్పాట్‌కు చేరకుని పాదముద్రలను పరిశీలించారు. అవి చిరుతకు సంబంధించిన గుర్తులేనని అనుమానం వ్యక్తం చేశారు. జూలూరుపాడు, తల్లాడ అటవీ రేంజ్ సరిహద్దు ప్రాంతాల్లోని పొలాల్లో చిరుత అడుగుజాడలు కనిపించాయని అధికారులు ధృవీకరించారు. చిరుత అడుగు జాడలను పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు, పాదముద్రలు చిరుతకు చెందినవేనని నిర్ధారిచారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని చెప్పారు. రైతులు, కూలీలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచిస్తున్నారు. గొర్రె లు, పశువుల కాపరులు జాగ్రత్త వహించాలన్నారు. పొలాలు, అటవీ ప్రాంతాల్లోకి ఒంటరిగా వెళ్లవద్దని, మున్యా తండా, భద్రు తండా, భీమ్లాతండా గ్రామాల ప్రజలు రాత్రి వేళ ఇంటి నుంచి బయటకు రావద్దని సూచించారు. చిరుత సంచారం కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

**లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు**

# తరలించిన కావలి కమిషనర్







**కావలి అక్టోబర్ 15 సూర్య న్యూస్** కావలి పురపాలక సంఘ పరిధిలో గత 2 రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలైనటు వంటి ముసునూరు వద్ద గల మర్రిచెట్టు సంఘం మరియు మందాటి చెరువు వద్ద నివాసముంటున్న ప్రజలను మర్రిచెట్టు సంఘం వద్ద ఉన్న జెట్. పి. హైస్కూలు మరియు రామమూర్తి పేట మున్సిపల్ స్కూలు నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రమున కు తరలించరు. అదే విధముగా వైకుం ఠపురం వద్ద గల కావలి చెరువు వద్ద ఉన్న శివరామ సుబ్బయ్య కాలనీ వద్ద ప్రజలను వైకుంఠపురం ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రమునకు తరలించడం జరిగినది తెలిపారు.. అదే విధముగా పై తెలిపినటువంటి రెండు ప్రాంతాలలో కావలి పురపాలక సంఘ కమీషనరు వారి సిబ్బందితో లోతట్టు ప్రాంతాలుగా గుర్తించి ఆ యొక్క ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినారు. అదే విధముగా పునరావాస కేంద్రాల వద్ద ప్రధమ చికిత్స ఏర్పాటు చేయడం మరియు వారికి అవసరమైనటువంటి ఆహారము మరియు త్రాగునీరు అందించడం జరుగుతుంది అని చెప్పారు.

# స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ పై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తల డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 15 సూర్య న్యూస్** ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ ల సమస్య పై కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి. వీరభద్రం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫాహిం,పి డి యస్ యూ(చంద్రన్న వర్గం)జిల్లా కార్యదర్శి గణేష్ అన్నారు. పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం యూటియఫ్ కార్యాలయం లో పి డి యస్ యూ జిల్లా నాయకులు మునిగల శివప్రశాంత్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ నిర్లక్ష్యం కారణంగా విద్యారంగం విధ్వంసానికి గురైందని కెసిఆర్ అడుగు జాడల్లోనే రేవంత్ ప్రభుత్వం ప్రయాణం చేస్తున్న పరిస్థితి కనబడుతుందని అన్నారు. ఎందుకంటే విద్యారంగానికి సరిపడా బడ్జెట్ కేటాయించకపోవడమే కాకుండా గత మూడు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగి డిగ్రీ ఉత్తీర్ణత పొందిన విద్యార్థుల సర్టిఫికెట్లు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం వద్దనే ఉండడం మూలంగా ఉన్నత చదువులకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని




వారు అన్నారు. స్కాలర్షిప్ రాకపోవడంతో రాష్ట్ర లో కొన్ని ఇంటర్,డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల మూసివేసిన పరిస్థితి తో పాటు కొంత మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడిన పరిస్థితికి పాలక ప్రభుత్వాలే కల్పించాయని అన్నారు. అంతేకాకుండా రియంబర్స్మెంట్ రాక కళాశాల లు నిర్వహించే పరిస్థితి లేదని అధ్వానంగా మారి నిర్వహణ కష్టతరమైపోయి కళాశాలలు మూసివేసే పరిస్థితికి నెట్టవేయబడ్డారని ఈ క్రమంలోనే ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమ కళాశాలలో నిర్వహణకు కష్టమయి పోయిందని, భవనాల అద్దె బిల్లులు చెల్లించలేక పోతున్నామని మమ్మల్ని ఆదుకో వాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నా తమ గోడు పట్టించుకోవడంలేదని ఆవేదనతో వారు బంద్ కు పిలుపునిచ్చిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వానికి ప్రైవేటు విద్యాసంస్థలకు మధ్య ఏర్పడిన రియంబర్స్మెంట్ సమస్య కారణంగా విద్యార్థులు నలిగిపోకుండా ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాలను బలోపేతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెదించుతామని రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొన్న వక్తలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ జిల్లా నాయకులు పార్థ సారథి, సాయి కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామ్ చరణ్, ఏ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉపేందర్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిదులు వరలక్ష్మి(వివేకవర్ధని) ముకుందా రెడ్డి (అనుబోస్ కాలేజ్), నరసింహారావు (KLR) బిక్కులాల్ (సురక్ష కాలేజ్) వేణు (ప్రియదర్శిని), రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఎలాంటి సమస్యలు ఉన్నా...**

# మా దృష్టికి తీసుకొని రండి

**మానసిక ఒత్తిడికి గురికావద్దు**

**ఇకపై ప్రతి గురువారం పోలీసు అధికారులు,సిబ్బంది తమ సమస్యల**

**పరిష్కారానికై నేరుగా తనను సంప్రదించవచ్చు**

**జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో ఏర్పాటు చేసిన**

**కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 15 సూర్య న్యూస్** పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది చిన్న చిన్న కారణాలు,సమస్యలతో మానసిక ఒత్తిడికి గురికావద్దని,తమకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కోరారు. ఇటీవల జిల్లాలో జరిగిన సం ఘటనలు తనను ఎంతో బాధ పెట్టాయని,క్షణికావేశానికి లోనయ్యి తమ కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం




చాలా బాధాకరమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన విధులను నిజాయితీతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ,బందోబస్తులు,వరదల సమయంలో విధులు,,మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టడం,గంజాయి అక్రమ రవాణాను నివారించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ,మంచి నడవడికతో ప్రజలకు సేవలు అందిస్తూ బాధ్యతగల పోలీస్ అధికారిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. అనంతరం కాన్ఫరెన్స్ ద్వారా కొంతమంది తమ సమస్యలను జిల్లా ఎస్పీ తెలుకున్నారు. వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు.

# మారుతీ నగర్లో కోతుల స్వైరవిహారం

**జగ్గయ్యపేట అక్టోబర్15 సూర్యన్యూస్** జగ్గయ్యపేట శివారు మారుతీ నగర్లో ఎస్ ఎం పేట అడ్డరోడ్డు వానర సైన్యం వీర విహారం చేస్తుండడంతో ఆ కాలనీ ప్రజలు భయపడి



పోతున్నారు. కోతులు ఇళ్లపై ముప్పేట దాడి చేస్తుండడంతో హడలిపోతున్నారు. ఆదమరిస్తే ఇళ్లలోకి దూరి అందిన వస్తువులను పట్టుకపోతున్నాయి. అదిలిస్తే మీదకు దాడి చేస్తున్నాయి. ఇప్పటికే ఇక్కడ పలువురిని గాయపరిచాయి. వీరాంజనేయ స్వామి ఆలయ అర్చకులు శశికుమార్ కోతులనుండి తప్పించుకునే క్రమంలో కాలు ఫ్రాక్చర్ అయింది. గత ఆరు నెలలుగా ఆయన స్టాండ్ పట్టుకుని నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పరిష్కారం చూపించట్లేదని అక్కడి నివాసితులు వాపోతున్నారు. కోతులతో వేగలేక పోతున్నామని ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని కోతుల బారినుండి తమను రక్షించాలని కోరుతున్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజలు

**జగ్గయ్యపేట ఆక్టోబర్15 సూర్యన్యూస్ :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగ్గయ్యపేట మండ లంలో చిల్లకల్లు గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుండి 70 లక్షల రూపాయలతో,తిరుమలగిరి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు



డ్రయిన్స్ నిర్మాణానికి స్థానిక నేతలు మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాలలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, చిల్లకల్లు, తిరుమలగిరి గ్రామ నాయకులు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య తీర్చే నాధుడే లేడా...?

**పామిడి అక్టోబర్ 16 సూర్య న్యూస్** రాష్ట్రంలో రెండో బొంబాయి గా పేరుగాంచినటువంటి పామిడి పట్టణంలో వ్యాపారాల కోసం నిరంతరం ప్రజలు రాకపోకలు వందలాదిమంది వస్తూ ఉంటారు. ఇంత జరుగు తున్న తోపుడు బండ్ల వారు టీ స్టాల్ వారువ్య వహరిస్తున్న పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎద్దులపల్లి రోడ్డు సర్కిల్ నందు వాల్మీకి విగ్రహం వైయస్సార్ విగ్రహం ద గ్గర ఇష్టారాజ్యంగా రో డ్డుకు అడ్డంగా వాహ నాలు పెట్టి వారి సొంత ప్రయోజనాల కోసం ప్రజలు ఇబ్బందులు పెడుతున్న సంబంధిత అధికారులు పట్టించు కునే నార్థోడే లేడా ఎందుకంటే ఉదయం పూట స్కూలుకు వెళ్లే సమయంలో విద్యార్థుల






కు ఇబ్బందులు పడుతున్న అయ్యో పాపం అనే నాధుడే లేకుండా పోయారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రం చుట్టపు చూపులా వచ్చి సంబంధిత అధికారులు అప్పుడప్పుడు చర్యలు తీసుకుంటారు గాని కాలయాపన చేయడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ట్రాఫిక్ సమస్య వలన జలుబు తీవ్ర ఇబ్బందులు పడ్డారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో కాకాణి పర్యటన

**ప్రజలకు ఏ అవసరం వచ్చినా, వైఎస్ఆర్ పార్టీ అండగా ఉంటుంది...సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం**

**నెల్లూరు అక్టోబర్ 15 సూర్య న్యూస్** సర్వేపల్లి నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాలను



పరిశీలించరు మాజీ మంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి .వెంకటాచలం మండలంలోని జగనన్న కాలనీలో నూతనంగా ఇళ్ల ప్లాట్లు కేటాయించి, ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల కుటుంబాలతో మాట్లాడి, క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నరు. జగనన్న ఇళ్లతో, తాము వరదల సమయంలో వలసలు వెళ్లే అవసరం లేకుండా, పిల్లలు, వృద్దులతో తాము నిర్మించుకున్న తమ సొంత ఇళ్లలోనే క్షేమంగా ఉన్నామంటూ సంతృప్తి వ్యక్తం చేసారు మహిళలు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సేవలు అందించడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు..అధికారం ఉన్నా, లేకపోయినా, పదవులు కోల్పోయినా ప్రజాసేవ విషయంలో మాత్రం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి, సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. సర్వేపల్లి నియోజక



వర్గంలో పలు ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశాం. నెల్లూరు జిల్లాలో విపత్తు



సమయంలో అధికారులు, అధికార పార్టీ నాయకులు పరిపాలనను గాలికి వదిలివేసి, మద్యం షాపుల కేటాయింపులో బిజీబిజీగా ఉండటం దౌర్భాగ్యం స్థితి జిల్లాలో నెలకొంది అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పేదలకు అత్యంత విలువైన స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో ఆ కుటుంబాలు సంతోషంగా



ఉందన్నారు. వెంకటాచలం మండల కేంద్రంలో చిన్నపాటి వర్షాలకు ఇల్లు కురిసి, ఇళ్లలోకి నీళ్లు వచ్చి దుర్భరమైన జీవితం గడిపిన ఎస్టీ కుటుంబాలు, ఈరోజు సంతోషంగా జగనన్న కాలనీలో సొంత ఇళ్లు కట్టుకొని ఉండటం ఆత్మసంతృప్తి కలిగించే ఆని తెలిపారు. భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నిరంతరం సేవలు కొనసాగిస్తాం అని తెలిపారు. జిల్లా ప్రజానీకానికి మరీ ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా, వెంటనే స్పందించి, సకల చర్యలు చేపడుతాం,ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజలు, కందుకూరు నియోజకవర్గంతో సహా ఎటువంటి విపత్కర పరిస్థితి సంభవించినా, ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, ఎటువంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా ఉండాలని కోరారు.

సూర్య

బుధవారం 16 అక్టోబర్, 2024

### సాయిధరమ్ తేజ్ బ్లడ్ డోనర్స్ సేవా సమితి ఆధ్వర్యంలో

# మెగా రక్తదాన శిబిరం



**గుంతకల్లు అక్టోబర్ 15 సూర్య న్యూస్ :** మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని సాయి ధరమ్ తేజ్ బ్లడ్ డోనర్స్ సేవా సమితి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 123 మంది అభిమానులు రక్తదానం చేయడం జరిగింది. ఈ రక్త దాన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాయి ధరమ్ తేజ్ యువత అధ్యక్షులు పవర్ శేఖర్, టౌన్ అధ్యక్షుడు పామయ్య, కొనకొండ్ల శివ,రామకృష్ణ, ఆటో కృష్ణ, ఆటో రామకృష్ణ, అమర్నాథ్, పర్ష, మంజు, సూరి, సత్తి, శివ, అల్లు రవి, చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, దివాకర్,ప్రకాష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన

# ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

**పెడన అక్టోబర్ 15 సూర్య న్యూస్:** రాష్ట్ర చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్ల రూపాయలతో 30 వేల



పనులను ఒకేసారి చేపట్టిన ఘనత ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని పెడన శాసన సభ్యులు కాకి కృష్ణ ప్రసాద్ కొనియాడారు. పెడన నియోజకవర్గం లోని పెడన మండలంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నందమూరు , జింజేరు, అచ్చయ్య వారి పాలెం, పంచాయతీల లో 54 . 60 లక్షలు తో 1080 మీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల నిధులతో రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 30 వేల పనులను చేపట్టటం చరిత్ర అన్నారు. ప్రతి పల్లె పల్లెకు సిమెంట్ రోడ్లను వేసేందుకు ?4,500 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఒక రోడ్డు కూడా వేయలేదని ,రోడ్లు అధ్వానంగా ఉన్న, పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. పల్లె పండుగ కార్యక్రమం చేపట్టి ఇన్ని అభివృద్ధి పనులు చేసేందుకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి మనందరం రుణపడి ఉండాలన్నారు. అచ్చయ్య వారి పాలెం పంచాయతీలో గౌడ్ పాలెం లో, చిల్లి ముంత అంజయ్య ఇంటి నుండి లచ్చబండ కాలువ వరకు మరియు లింకు రోడ్లకు పది లక్షల రూపాయలు తో 200 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం, బస్సు షెల్టర్ నుండి రాజులపాటి నరసమ్మ ఇంటి వరకు లింక్ రోడ్లు కలిపి 9 లక్షల రూపాయలతో 150 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం, జన్ను ప్రసాద్ ఇంటి నుండి ఆరేపల్లి నాగేశ్వరరావు ఇంటి వరకు 8 లక్షల రూపాయలతో 150 మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మాణం మొత్తం 530 మీటర్ల సిమెంట్ రోడ్డుకు 27 లక్షల రూపాయలు తో నిర్మాణం చేపట్టనున్నామన్నారు. అలాగే జింజర్ గ్రామంలో మొవ్వ రామారావు ఇంటి వద్ద నుండి కొండేటి సాంబయ్య ఇంటివరకు ఇంతవరకు 5.60 లక్షలతో 108 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. అలాగే నందమూరి పంచాయతీలో పెద నందమూరి లో పరసా వెంకటేశ్వరరావు ఇంటి స్థలంవద్ద నుండి కుంచె నాగరాజు ఇంటి వరకు 16. 5 0 లక్షల నిధులతో 350 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. చిన్న నందమూరులోపెరుమళ్ళ సుబ్రహ్మణ్యం ఇంటి నుండి పరసారామారావు ఇంటి వరకు 5 లక్షల 50 వేలు రూపాయలతో వంద మీటర్ల సిమెంట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. మొత్తం 54 లక్షల 60 వేల రూపాయలతో మూడు పంచాయతీలలో 1080 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఇది కనివిని ఎరుగని అభివృద్ధి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్జ వెంకట నగేష్, నందమూరు గ్రామ సర్పంచ్ పరసానరసింహారావు, మండల టిడిపిఅధ్యక్షుడు సెలపాటి ప్రసాద్, గుడిసేవ రామారావు, మాజీ సర్పంచ్ పరసా రాంబాబు, పరసా వెంకటేశ్వర్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ దేవి నవరాత్రులు సందర్భముగా

# విద్యార్థులకు బహుమతులు ప్రధానం

**దేవరపల్లి అక్టోబర్ 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పల్లంట్ల గ్రామంలోవేంచేసి యున్న శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరి సమేత దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దేవి



నవరాత్రులు మహొత్సవాలు సందర్భముగా తొమ్మిది రోజులు ఆలయం వద్ద ఉన్న విద్యార్థులకు మానవత సభ్యురాలు నల్లమాటి లలిత బృందం బాల బాలికలకు యోగ ఆసనాలు నేర్పించడం మరియు రామాయణం, మహాభారతం వంటి



క్విజ్ కాంపిటీషన్, డ్రాయింగ్, ఆటల పోటీలు, మరియు కూచిపూడి నృత్య ప్రదర్శన, వంటి లఘు నాటికలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు, మరియు మొక్కలు అందించిన మానవత సభ్యులైన బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు మరియు నల్లమాటి లలిత అందించినారు విజేతలకు ఆలయం కమిటీ సభ్యులు, పెద్దలు బహుమతులు ప్రధానం చేసినారు, ఈ సందర్భంగా ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు మరియు రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆలయాల్లో యోగ, రామాయణం, మహాభారతం, కూచిపూడి నృత్యం చిన్నారులకు నేర్పటం వల్ల సనాతన ధర్మం మరియు హిందూ సంప్రదాయాలు మరియు సంస్కృతి బాలబాలికలకు బాల్యం నుండి నెలకొంటాయని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఈడుపుగంటి శివరాం ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు, కూచిపూడి సతీష్, కొయ్యలమూడి సురేంద్ర, మొక్కపాటి శ్రీనివాసరావు, గన్నమని సత్యప్రసాద్ రమాదేవి దంపతులు, నల్లమాటి జానకి రామయ్య దంపతులు,తాళ్లూరి శ్రీనివాసరావు,ఈడుపుగంటి సూర్య ప్రకాష్ దంపతులు, ఆలయ అర్చకులు వై. సుజనా శర్మ, రామకృష్ణ శర్మ మరియు పెద్దలు, భక్తులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అల్పాహారం మరియు అన్నప్రసాదాలు ఆలయ కమిటీ వారు అందించినారు.

# పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులు కావాలి

### ఉత్తమ ఉపాధ్యాయుల తో పదవ తరగతి విద్యార్థులకు వర్చువల్ బోధనకు తగిన ఏర్పాట్లను చేయండి:జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**కర్నూలు అక్టోబర్ 15 సూర్య న్యూస్** జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి, విద్యార్థులతో సంభాషించారు.. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై బోధన, పిల్లల సామర్థ్యం, ఉత్తీర్ణత తదితర అంశాల గురించి కలెక్టర్ చర్చించారు. జిల్లా కలెక్టర్ ముందుగా పాఠశాల ఆవరణంలోని బాల బాలికలతో సంభాషిస్తూ, భోజనం చేశారా ? మెనూ ప్రకారం మీకు భోజనం అందజేస్తున్నారా, నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు..మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారని పిల్లలు సమాధానమిచ్చారు.. పాఠశాలలో లైబ్రరీ ఉందా అని కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు.. పాఠశాలకు వచ్చే పిల్లల హాజరు ఏ విధంగా తీసుకుంటున్నారు, ఒకవేళ వారు పాఠశాలకు హాజరు కాకపోతే ఎందుకు రాలేదు అనే కారణాలను అడిగి తెలుసుకుంటున్నారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈ





సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఏ సబ్జెక్టు లో ఎంత మంది పాస్ అయ్యారని టీచర్స్ ను అడిగి తెలుసుకున్నారు..ప్రస్తుతం పదవ తరగతి చదివే విద్యార్థులతో పాటు ఫెయిల్ అయిన వారు కూడా పాస్ అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయుల తో పాఠ్యాంశాలు బోధించేందుకు వర్చువల్ పద్ధతిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డిఈఓను ఆదేశించారు. వర్చువల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు, బాగా బోధించే ఉపాధ్యాయులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో కచ్చితంగా పాస్ అయ్యేలా బోధన ఉండాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా షెడ్యూల్ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.. ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు చదవడం, రాయడం వంటి కనీస నైపుణ్యాలు సాధించే విధంగా బోధనా పద్ధతులు ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.సమావేశంలో ఉపాధ్యాయులు, మున్సిపల్ కమీషనర్ ఎస్.రవీంద్రబాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఈఓ శామ్యూల్, కర్నూల్ అర్బన్ తహసీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డియస్పి శ్రీధర్ కు జాతీయ రక్తదాన దినోత్సవ పురస్కారం

### అందజేసిన రెడ్ క్రాస్ ప్రతినిధులు

**కావలి అక్టోబర్ 15 సూర్యన్యూస్** కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్ కు జిల్లా స్థాయి జాతీయ రక్తదాన దినోత్సవ పురస్కారాన్ని కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు మంగళవారం అందజేశారు. జాతీయ రక్తదాన దినోత్సవాల సందర్భంగా ఇటీవల జిల్లా




స్థాయిలో అత్యధికంగా రక్తదాతలను సమీకరించిన మోటివేటర్లకు పురస్కారాలను అందజేశారు. గత పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా అత్యధిక సంఖ్యతో రక్తదాన శిబిరం నిర్వహించిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ వారు పురస్కారానికి ఎంపిక అయ్యారు. కానీ కావలి డియస్పి శ్రీధర్ తిరుమల బ్రహ్మోత్సవాల ప్రత్యేక విధులలో భాగంగా అందుబాటులో లేనందున ఆ కార్యక్రమానికి రాలేకపోయారు. తిరిగి కావలికి వచ్చిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్ కు కావలి రెడ్ క్రాస్ ప్రతినిధులు జిల్లా శాఖ తరఫున ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ తాను రాయలసీమ లో పనిచేసే సమయంలో రక్తదాతలతో, రక్తదాన ఉద్యమంతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం వరుసగా 7 సంవత్సరాలు రాష్ట్రస్థాయిలో, రక్తదాతల సమీకరణంలో ప్రథమ స్థానం సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కె హరినారప రెడ్డి, బియస్ ప్రసాద్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పీవీ సాయితేజ, జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ పి సాయికుమార్, ఎమర్జెన్సీ వింగ్ సభ్యులు న్యాయవాది బెజవాడ అభిసాగర్, డాకారపు పుష్యమిత్ర,రెడ్ క్రాస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

### మర్సుమల్లిలో 722 మీటర్ల పొడవునా 4 రహదారుల నిర్మాణానికి రూ.32.50 లక్షలు

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్15 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం మరుసుమల్లిలో గ్రామంలో పల్లెల్లో సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు



వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. గ్రామాలను స్వర్ణసీమలుగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 'పల్లెపండుగ' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని వెల్లడించారు. మైలవరం మండలం మర్సుమల్లి గ్రామంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంగళవారం పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు.మర్సుమల్లిలో 722 మీటర్ల పొడవునా 4 రహదారుల నిర్మాణానికి రూ. 32.50 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కేటాయించారు. ఈ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంగళవారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూగత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందన్నారు జగన్ విధ్వంస పాలనలో తట్టమట్టి కూడా వేయకుండా పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారన్నారు. మైలవరం నియోజకవర్గంలో ప్రతి పల్లె ప్రగతి పాట పట్టించేందుకు అన్ని విధాల చేయూత నిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కృతజ్ఞతలు తెలిపారు.మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ అక్కల రామ్మోహనరావు (గాంధీ) ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ముఖ్యులతో ఇక సీఐ'డీ'

### ప్రభుత్వ నిర్ణయంతో వైసీపీలో అలజడి... కార్యకర్తల లొంగు బాట...ముందస్తు బెయిల్ పై ముద్దాయిలు...ఏ ఒక్కరినీ వదిలేది లేదంటున్న ప్రభుత్వవర్గాలు

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 15సూర్య న్యూస్** రాష్టంలోని మూడు ప్రధాన కేసులను సీఐడీకి అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో వైసిపీ నేతల్లో అలజడి ప్రారంభం అయింది.ఈ మూడు కేసుల తెరవెనుక వైసీపీ ముఖ్య నేతలు ఉండటంతో పార్టీలో చర్చనీయాంశం అయింది. ఈ విచారణ ఎవరి మెడకు చుట్టుకుంటుందోనని నేతలు అందోళన చెందుతున్నారు. ఎందుకైనా మంచిదనే భావనతో న్యాయ నిపుణులను సంప్రదిస్తున్నారు. మరి కొందరు ముందస్తు స్టేలు తీసుకుంటుంటే, ఇంకొందరు కోర్టుల్లో సరండర్ అవుతున్నారు. ఒక్కటొక్కటిగా జరుగుతున్నఈ సంఘటనలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యనేతల అనుచరులు, కార్యకర్తలకు కంటిమీద కునుకు ఉండటం లేదు. టీడీపీ కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నివాసంపై దాడి కేసు, సినీనటి కాదంబరీ జెత్వానీ కేసును సీఐడీకి ప్రభుత్వం బదిలీ చేసింది. ఇప్పటి వరకు కేసు విచారణ చేపట్టిన మంగళగిరి పోలీసులు వాటి రికార్డులను మంగళవారం సీఐడీ పోలీసులకు అంద చేశారు.. పోలీసుల విచారణకు, సీఐడీ పోలీసుల విచారణకు చాలా వ్యత్యాసం ఉండటంతోపాటు ఎక్కువ కాలం విచారణ జరిగే అవకాశాలు ఉండటంతో నిందితులు తమ ప్రాంతాలను దాటి వెళ్లడానికి అవకాశం లేదు. అలాగే సంచలనం సృష్టించిన సినీనటి కాదంబరీ జెత్వానీ కేసు దర్యాప్తు బాధ్యతలను సీఐడీకి అప్పగిస్తూ డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు ఈ కేసును విజయవాడ పోలీసులు దర్యాప్తు చేశారు. విచారణకు సంబంధించిన రికార్డులన సీఐడీకి అప్పగించాల్సి ఉంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై 2021 అక్టోబరు 19న వైసీపీ కార్యకర్తలు దాడి చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకు 106 మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించి, 21 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. మాజీ ఎంపీ నందిగం సురేశ్ ఈ కేసులో అరెస్టు అయి రిమాండ్ లో ఉన్నారు. గుంటూరు నాయకులు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, విజయవాడ తూర్పు నాయకులు దేవినేని అవినాశ్, ఎమ్మెల్సీ తలశిల రఘురామను పోలీసులు విచారించారు. దాడి జరిగిన రోజు ఉదయం వీరంతా ఎక్కడ కలిశారు? ఏయే ప్రాంతాల్లో సమావేశమయ్యారు? తదితర వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సోమవారం జరిగిన విచారణలో ఈ ముగ్గురు నాయకుల నుంచి పోలీసులు ఎటువంటి సమాచారాన్ని సేకరించలేక పోయారని పోలీసుల కథనం. ఈ నేపథ్యంలోనే లేళ్ల అప్పిరెడ్డి ముఖ్య అనుచరుడు టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ప్రధాన నిందితుడు పానుగంటి చైతన్య మంగళగిరి కోర్టులో సోమవారం లొంగిపోయాడు. ఈయన వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నాడు. గతంలో టిడిపి కార్యాలయంపై దాడిలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు అధికారులు సీసీ కెమెరాల్లో గుర్తించారు. కూటమి ప్రభుత్వం రాగానే చైతన్య అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డికి ప్రధాన అనుచరుడుగా చైతన్య ఉన్నాడు. అదే విధంగా ఉండవల్లిలోని చంద్రబాబు ఇంటిపై 2021 సెప్టెంబరు 18న వైసీపీ కార్యకర్తలు దాడి చేశారు. మాజీ మంత్రి జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్నారు. ఇప్పటి వరకు మంగళగిరి పోలీసులు జోగి రమేష్ ని పోలీసు స్టేషన్ కి పిలిపించి ముడుసార్లు విచారణ జరిపారు. ఇంకా పూర్తి సమాచారం సేకరించాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.సినీ నటి జెత్వానీ కేసులో ఏసీపీ స్రవంతిరాయ్ విదారణలో పలు కీలక అంశాలు వెలుగు చూశాయి. కేసు నమోదు చేయక ముందే ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీ, పలువురు పోలీసు అధికారులు ముంబయి వెళ్లారని, తప్పుడు పత్రాలను సృష్టించి కోర్టును తప్పుదారి పట్టించారని తేలింది. ఆ కేసును దర్యాప్తు చేసిన ఐపీఎస్ లు సీతారామాంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీ, ఏసీపీ హనుమంతరావు, సీఐ సత్యనారాయణలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. కాదంబరి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులను సీఐడీకి అప్పగించడంతో హాట్ టాపిక్గా మారాయి. కారణం వైసీపీ ముఖ్యనేతలు ఇందులో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉండడమే. జత్వానీ కేసులో కూడా తాడేపల్లి నుంచి కుట్ర రచన జరిగిందని టీడీపీ ఆరోపిస్తోంది. అదే విధంగా టీడీపీ కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి ఘటనలలోనూ పెద్దల హస్తం ఉందని మొదటి నుంచి చెబుతోంది. సీఐడీ విచారణ చేపట్టి ఈ మూడు కేసుల్లో వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సి ఉంది. మాజీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెరవెనుక కీలకంగా వ్యవహరించారని తెలుగుదేశం ఆరోపిస్తున్నది. ఈ నేపథ్యంలోనే సజ్జల హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ తీసుకున్నారు. వైసీపీలోని ముఖ్య నాయకులెవరినీ వదిలి పెట్టే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం లేదని తెలుస్తోంది. విశాఖపట్నంలోని విలువైన భూములను అధికారుల సహాయంతో కొందరు నేతలు తమ పేర్ల మీద రిజిష్టర్ చేయించుకున్నారనే ఆరోపణలు ప్రధానంగా వినపడుతున్నాయి. రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, ఆయన కుమార్తె హస్తం ఇందులో ఉండనే ఉద్దేశంతో వాటిపైనా ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగానే వేల కోట్ల విలువైన దసపల్లా భూముల వ్యవహారం పై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ భూములు నిషేధిత జాబితా 22-ఏ నుంచి తొలగింపు ప్రక్రియ మొదలుకొని అక్కడ బహుళ అంతస్తుల నిర్మాణానికి జరిగిన ఒప్పందంలో గూడుపురాణిపై నిగ్గుతేల్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. వైసీపీ పెద్దలకు భారీ లాభం చేకూరేలా ఈ వ్యవహారంలో ఏం జరిగిందో నివేదించాలని ఆదేశించడంతో జిల్లా యంత్రాంగం వివరాల సేక రణలో నిమగ్నమైంది. గత ప్రభుత్వ హయాంలో కీలక పెద్దల ప్రమేయం తో నగరంలో అత్యంత ఖరీదైన భూములు చేతులు మారాయి. మరిన్ని బలవంతంగా దోచుకోగా, అందులో దసపల్లా భూముల వ్యవహారం ఒకటి. భీమిలి మండలం కొత్తవలసలో 15 ఎకరాలను శారదాపీఠాధిపతికి ఎకరా రూ. లక్షకు కట్టబెట్టడంపై ఇప్పటికే ప్రభుత్వాని కి జిల్లా యంత్రాంగం నివేదిక పంపింది.. కూటమి అధికారం చేపట్టిన తరువాత గత నెలలో రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా దసపల్లా భూములను సందర్శించారు. దీంతో ఇప్పటి వరకు జరిగిన లావాదేవీలపై జిల్లా యంత్రాం గం నివేదిక సిద్ధంచేసి పంపనున్నది.

# కలాం రచనలు యువతకు ప్రేరణ



**జగ్గయ్యపేట అక్టోబర్ 15 సూర్యన్యూస్** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ 93వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కరిసే. మధు మాట్లాడుతూ భారతదేశానికి స్వదేశీ మార్గసూచిక క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించిన ఆయనను "మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా" అని ప్రశంసించారు. అభ్యుదయ భారత దేశం కోసం కలిగిన ఆకాంక్షలతో, విద్యార్థులకు, యువతకు ప్రేరణగా నిలిచిన అబ్దుల్ కలామ్ విద్యపై తీవ్రమైన ఆసక్తి చూపారు. ఆయన రాసిన పుస్తకాలలో "వింగ్స్ ఆఫ్ ఫైర్," ఇగ్నైటెడ్ మైండ్స్," మరియు "ఇండియా 2020" వంటి పుస్తకాలు విశేష ఆదరణ పొంది యువతకు స్ఫూర్తి దాయకంగా నిలిచాయన్నారు.

## భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం ను విద్యార్థులు
# ఆదర్శంగా తీసుకోవాలి : హెచ్ఎం.పోసియ్య



**గోపాలపురం అక్టోబర్ 15 సూర్య న్యూస్:** కలలు కనండి వాటిని సహకారం చేసుకోవాలని అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువత చైతన్యవంతులు కావాలని ప్రధాన ఉపాధ్యాయులు కాకి పోసియ్య విద్యార్థులకు సూచించారు. మంగళ వారం మండలంలోని. పెద్దాపురం గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకి .పోసియ్య అధ్యక్షతన "అబ్దుల్ కలాం జయంతి" ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం. పోసియ్య మాట్లాడుతూ అబ్దుల్ కలాం. పేపర్ బాయ్ నుంచి భారత రాష్ట్రపతి ( ప్రెసిడెంట్) వరకు ఆయన జీవన ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. అబ్దుల్ కలాం తమిళనాడులోని రామేశ్వరంలో జన్మించారని, పేదరికంలో పుట్టి వెనుక బెంచీలో విద్యాభ్యాసం కొనసాగించి, కష్టపడి సాధారణ వ్యక్తిగా ఇస్రోలో ఉద్యోగం సాధించారని, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, పీపుల్స్ ప్రెసిడెంట్ గా, పద్మభూషణ్, పద్మ విభూషణ్, భారతరత్నగా అనేక అవార్డులు అందుకున్నారు అన్నారు. కులం మతాలకు అతీతంగా బ్రహ్మచారిగా భారత దేశ అభివృద్ధికి ముఖ్యంగా స్పేస్ టెక్నాలజీ, రక్షణకు సంబంధించి అనేక ప్రయోగాలు చేసి విజయవంతం చేసిన ఘనత ఆయనదే అన్నారు. భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేసిన భారతదేశ ముద్దుబిడ్డ ఏపీజే కలాం అని అన్నారు. కలాం ఎప్పుడూ చెప్పే 'కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి' అనే సందేశం నేటి యువత ఆదర్శంగా తీసుకొని చైతన్యవంతులు కావాలని ఆయన సూచించారు. జన్మదినాన్ని "ప్రపంచ విద్యార్థి దినోత్సవం గా నేడు పాటిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సనపల,రాజశేఖర్, జగతా శ్రీనివాస్, సి ఆర్ పి. కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను
# సబ్సిడీపై అందించాలి



**గోపాలపురం అక్టోబర్ 15 సూర్య న్యూస్:** రైతులకు యంత్ర పరికరాలను సబ్సిడీపై అందించాలనిపొలం పిలుస్తుంది, కార్యక్రమంలో రైతులు కోరారు. మంగళవారం మండలంలోని కొవ్వూరుపాడు, కరకపాడు గ్రామాలలో, ఎంపీటీసీ లు వై.వి.సూర్య నారాయణ, జక్కు సూర్యచంద్రం, అధ్యక్షతన వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు పథకాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి. రాజారావు మాట్లాడుతూ. రైతు సేవ కేంద్రాల్లో తార్పాలిన్ లు, బ్యాటరీ స్ప్రేయర్లు అందుబాటులో ఉంచాలని రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను రాయితీపై అందించాలని, ధాన్యం కొనుగోలులో తేమకు సంబంధించి రైతు సేవ కేంద్రం దగ్గర అలాగే రైస్ మిల్ దగ్గర ఎటువంటి వ్యత్యాసం లేకుండా రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని, రైతుల కోరారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి పశువులకు సంబంధించిన టీకాలు, మందులను రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని కోరారు. ఉద్యాన శాఖకు సంబంధించిన నూతన తోట పంటలు వేసుకున్న రైతులకు రావలసిన సబ్సిడీలను వెంటనే రిలీజ్ అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మిన నాగరాజు,ఉద్యాన విస్తరణాధికారి వివేక్, సేంద్రియ వ్యవసాయ విభాగం సహాయకులు దుర్గాదేవి, వ్యవసాయ ఉద్యాన సహాయకులు డి సురేష్,డి మధు, మత్యశాఖ సహాయకరాలు బి నాగమణి,వ్యవసాయ మార్కెట్ కమిటీ సహాయకుడు గణేష్, రైతులు పాల్గొన్నారు.

# భారత 11వ రాష్ట్రపతి డా. APJ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**తాళ్ళపూడి అక్టోబర్ 15 సూర్య న్యూస్ :** భారత 11వ రాష్ట్రపతి కలాం జయంతి మంగళవారం తాళ్లపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, రాగోలపల్లి నందు



నిర్వహించినట్లు ప్రధానోపాధ్యా యుడు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో కలాం చిత్రపటం వద్ద విద్యార్థులు, ప్రధానో పాధ్యాయుడు పాఠశాల సిబ్బంది ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు ప్రధానోపాధ్యాయుడు కలాం గురించి వివరిస్తూ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దిన్ అబ్దుల్ కలాం ఈయన తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో పుట్టాడు చెన్నైలోని మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఏరో స్పేస్ ఇంజినీరింగ్ చదివాడుఇస్రోలో పని చేసాడు శాస్త్ర సాంకేతిక రంగాలలో భారత అభివృద్ధి కొరకు ఇతోధికంగా పాటు పడి భారత మిస్సైల్ మ్యాన్ గా పిలువబడ్డాడు 2002లో రాష్ట్రపతి పదవి పొందారు భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మార్చబడడానికి ప్రణాళికలు సూచించారు అనేక గ్రంథాలు రాశారు ఎక్కడికి వెళ్లినా విద్యార్థులతో మమేకమై వారికి విలువైన సూచనలు చేసేవారు తాను దేశానికి చేసిన సేవకు ఫలితంగా భారత అత్యున్నత పురస్కారం భారత రత్న పొందారు పేద కుటుంబంలో పుట్టైనప్పటికీ అత్యున్నత విలువలను పాటించాడు దేశ చరిత్రలో ఒక స్థానం సంపాదించుకున్నాడు అని అన్నారు విద్యార్థులు కలాంని ఆదర్శంగా తీసుకోవాలన్నారు శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు సానిటరీ ఆయా కుమారి, మ. భో.కార్మికురాలు వరలక్ష్మి ఉన్నారు.

# పెట్రోలుకు బదులు నీళ్లు పట్టిన పెట్రోల్ బంకు యాజమాన్యం

**కొడవలూరు అక్టోబర్ 15 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు మండలం రామన్నపాలెం హైవే నందు గల రిలయన్స్ పెట్రోల్ బంకు నందు పెట్రోల్ కి బదులు వాటర్ పడుతున్న వైనం సోమవారం రాత్రి కురిసిన వర్షాల ప్రభావంతో పెట్రోల్ అండర్ ట్యాంక్, ట్యాంకర్ లోకి నీళ్లు చేరి డైరెక్ట్ గా వాహనదారులు పెట్రోల్ పట్టించుకునే మిషన్లోకి వాటర్ సప్లై అవ్వడం జరిగింది. ఇందులో ఒక లీటర్ కి పెట్రోల్ కి బదులుగా పావు లీటర్ పెట్రోల్ మొక్కలు లీటర్ వాటర్ ఎనిమిది నుంచి పది బైకులకు మరియు నాలుగు కార్లు పెట్రోలు మరియు డీజిల్ పట్టించుకున్నట్టు వాహనదారులు పెట్రోల్ బంకు దగ్గరకే వచ్చి విలపించారు, కార్లకు సంబంధించిన యజమానులైతే నేరుగా ఆ కంపెనీల యొక్క సర్వీస్ పాయింట్లకు తమ కారులను తీసుకెళ్లడం జరిగింది, తెలియకుండా ఈ పెట్రోల్ బంక్ నందు ఆయిల్ పట్టించుకున్న ఎంతమంది వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు తెలియలేదు దీనికి సంబంధించి కోవూరు ఎస్సై మరియు ఎమ్మార్వో వచ్చి





పెట్రోల్ బంక్ సంబంధించిన అధికారులతో మాట్లాడారు. బాధితులు పెట్రోల్ బంకు వద్దకు వచ్చి తమ వాహనాలు సెన్సార్ వాహనాలని మీరు ఈ విధంగా నీళ్లు కలిసిన పెట్రోల్ను మా వాహనాల్లో నింపడం వల్ల సెన్సార్లు ఫెయిల్ అయ్యి మాకు ఎంతో ఖర్చు అవుతుందని పెట్రోల్ బంకు యజమాని ఎంతో మరియు మీడియా మిత్రులతో తమ బాధను చెప్పుకున్నారు ఇకనైనా అధికారులు స్పందించి వాహనదారులకు మేలు చేయాలని విన్నవించుకున్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి**

**గ్రామాల అభివృద్ధి మరియు సంక్షేమం కూటమి ప్రభుత్వానికే సాధ్యం**

**మాచాపురం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమం**

**పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే**

**నందవరం అక్టోబర్ 15 సూర్య న్యూస్** గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం పల్లె పండుగ పంచాయతీ





వారోత్సవాల్లో భాగంగా నందవరం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాచాపురం గ్రామంలో 10 లక్షల రూపాయల తో సిసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ,అలాగే గోకులాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజలకు మంచి చేయాలని మంచి భవిష్యత్తు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ఈ ప్రగతికి అండగా పల్లెలకు పండుగ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి నాలుగు నెలల సమయంలోనే ఎంతో అభివృద్ధి చేసిందని ఆయన అన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేస్తామని, అతి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసిందని తెలిపారు. గత వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌలిక సదుపాయాలుకు నోచుకోక అధ్వాన పరిస్థితికి చేరుకుందన్నారు. గ్రామాల్లో తాగునీటి, విద్యుత్తు, రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితిలు ఎదుర్కొన్నారని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పనులకు పరుగులు పెట్టిస్తామంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ శ్రీనివాసులు,ఎంపిడిఓ పుల్లయ్య,టిడిపి నాయకులు పులచింత బండేస్వామి , చిన్నారాముడు, కాశిం వలి ,యువనాయకులు వలి,సద్దాం, కార్యకర్తలు, మండల అధికారులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతు సంక్షేమమే మన ధ్యేయం

**కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని**



**జగ్గయ్యపేట ఆక్టోబర్ 15 సూర్యన్యూస్** కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు మండలంలోని బండిపాలెం సొసైటీని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి దారులకు కృష్ణా మిల్క్ యూనియన్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు అత్యధిక పాల రేటును ఇవ్వడమే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వీటిని ఉపయోగించుకోవాలని కోరారు, గ్రామంలో అత్యధికంగా పాలు సరఫరా చేస్తున్న గోరంట్ల దుర్గారావు డెయిరీ ఫారంకు వెళ్లి కృష్ణా మిల్క్ యూనియన్ వారు సప్లై చేసిన మేలు జాతి కృత్రిమ వీర్యం ద్వారా పుట్టిన దూడలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బోర్డు డైరెక్టర్ లవయ్య, ట్రస్ట్ డైరెక్టర్ రామారావు, వెటర్నరీ ఆఫీసర్ ప్రసాద్, మేనేజర్ యస్వంత్,ట్రైనీ మేనేజర్ నరేష్ ,సంఘ అధ్యక్షురాలు అడుసుమల్లి కృష్ణ కుమారి, సంఘ పాలక వర్గ సభ్యులు,సూపర్ వైజర్ మరియు పాడి రైతుల పాల్గొన్నారు.

# ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

**పామిడి అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలో ఉన్నటువంటి గజరంపల్లి గ్రామంలో వెలిసిన సుంకలమ్మ దేవాలయంలో మంగళవారం అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో అలంకరించారు. ఆలయ పూజారి సుధాకర్ భక్తాదులు మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం వలన కుటుంబంలో ఎన్ని కష్టాలు ఉన్న కష్టాలు తొలగి వారి కుటుంబాల్లో వెలుగు నింపడం ఖాయమన్నారు. ఎందుకంటే ఇక్కడ ఉన్నటువంటి ఆలయ పూజారి అతి చిన్న వయసులోనే పూజ చేయడం వలన గతంలో హేళన చేసిన వారే అమ్మవారి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఏది ఏమైనా అమ్మవారి కటాక్షం ఉండడం వల్ల అందరికీ భక్తాలు తెలియజేశారు.



# గ్యాంగ్ రేప్ నిందితుల విచారణలో విస్తుగొలిపే విషయాలు..!


**భర్త, బంధువుల ముందే పైశాచికం..?...ఫొటోలు, వీడియోలు తీస్తూ అఘాయిత్యాలు**

**బయటకు చెబితే వీడియోలు షేర్ చేస్తామనీ, చంపేస్తామంటూ బెదిరింపులు**

**చోరీకెళ్లిన చోట్ల మహిళలపై దారుణాలు...ఐదేళ్లలో 80 మంది పై అత్యాచారం**

**శ్రీ సత్యసాయి బ్యూరో అక్టోబరు 15 సూర్య న్యూస్** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన అత్తాకోడలిపై గ్యాంగ్ రేప్ నిందితు లను పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఈ విచార ణలో భయంకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తోంది. చిలమత్తూరు మండలంలో గత శుక్రవారం అర్ధరాత్రి దాటాక దుండగులు.. సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఈ ఘటనతోపాటు వారి నేర చరిత్ర, ఇలాంటి అఘాయిత్యా లకు ఎక్కడెక్కడ పాల్పడ్డారోనని లోతుగా విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పోలీసులే నివ్వెరపోయే విషయా లను నిందితులు చెప్పినట్లు తెలిసింది. బయటకు చెబితే ప్రాణాలు తీస్తామని బెదిరించి భర్తలు, మరికొంతమంది బంధువుల ఎదుటే మహిళలపై పైశాచిక అకృత్యాలకు పాల్పడినట్లు సమాచారం. పరువుపోతుందన్న ఉద్దేశంతో బాధితులు నోరు విప్పలేదు. అదే పంథాలో అత్తాకోడలిపై దారుణానికి ఒడిగట్టినట్లు సమాచారం.

**కనుమ అడ్డాగా అత్యాచారాలు?...** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైంద న్నది బహిరంగ రహస్యమే. దీంతో దారుణాలు, దాడులు జరిగినా బాధితులు బయటకు చెప్పుకోలేకపోయారు. పోలీ సుల వద్దకెళ్లినా తమకు న్యాయం జరగదని భావించి, మిన్నకుండిపోయారు. గ్యాంగ్ రేప్ నిందితులు చెప్పిన మాటలను బట్టి ఆ విషయం తెలుస్తోందని సమాచారం, గత ఐదేళ్లలో చిలమత్తూరు మండలం లక్ష్మీనరసింహ స్వామి కనుమ సమీపంలో ఈ నిందితులు,పలువురిపైఆత్యాచారాలకు ఒడిగట్టారు. ఇటీవల కనుమ సమీపంలోని కొండలు, గుట్టలవద్ద చెట్ల పొదలు ఉండటంతో ప్రేమజం టలు, కొంతమంది మహిళలు ఒంటరిగా రోడ్డుపక్కకు వెళ్తే చాలు నిఘా ఉంచిన ఈ దుండగులు అఘాయిత్యాలకు పాల్పడి ఆ తరువాత వారిని బెదిరించి పంపించేసినట్లు తెలుస్తోంది. ఐదేళ్లలో 80 మందిదాకా మహిళలపై అఘా యిత్యాలకు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నట్లు సమా చారం, కొండలు, చెట్లపొదలు ఎక్కువగా ఉండటంతో కర్ణా టక, హిందూపురం, గోరంట్ల, పెనుకొండ, ప్రాంతాలతో పాటు జిల్లాలోని పలుప్రాంతాల నుంచి ప్రేమ జంటలు శని, ఆదివారాలతోపాటు మిగిలిన రోజులుకూడా ఏకాంతం కోసం కనుమ సమీపంలోకి వస్తుంటాయి. దీనిని పసిగట్టిన మానవమృగాలు ప్రియుడిని బంధించి ప్రియురాలిపై అత్యాచారం చేయడం, భార్యాభర్తలు వెళ్తుంటే వాహనం ఆవి, సాయం అడుగుతూ ఆ సమయంలో రహదారి వెంట ఎవరూ రాకపోతే వారిని చెట్లపొదల్లోకి లాక్కెళ్లి దాడిచేసి మహిళలపై అత్యాచారం చేసేవారని తెలిసింది. కొన్ని సందర్భాల్లో





ప్రియుడు, భర్త ముందే వీటికి పాల్పడినట్లు సమాచారం.

**వీడియోలు తీస్తూ పైశాచికం..** మహిళలను లాక్కెళ్లి ఆఘాయిత్యాలకు పాల్పడిన సంద ర్భంలో మరొకరు వీడియోలు తీస్తూ పైశాచిక ఆనందం పొందేవారని తెలిసింది. మహిళలతో కలిసి ఉన్న వీడి యోలు, ఫొటోలు తీసుకుని ఈ ఘటన ఎవరికైనా చెబితే వీడియోలు బయటపెడతామనీ, ఇళ్లకే వచ్చి అంతుచూస్తా మని బెదిరించినట్లు పోలీసులు ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. కొన్ని సందర్భాల్లో తీసిన వీడియోల ఆధారంగా వారి వద్ద సెల్నంబరు తీసుకుని బ్లాక్ మె యిల్ చేశారు. ఈ విషయాలు బయటకు చెబితే ప్రాణాలు ఉండవని బెదిరించారు. చిల మత్తూరు కనుమతోపాటు లేపాక్షి మండలం లోని ఆటవీప్రాంతంలో ఇలాంటి అఘాయిత్యా లకు పాల్పడ్డారు.

**విస్తుగొలిపే విషయాలు..** సామూహిక అత్యాచార నిందితులు పోలీసుల విచారణలో విస్తుగొలిపే విషయాలు చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. కొన్నిసార్లు సామూ హిక అత్యాచారాలకు పాల్పడిన నిందితుల్లో ముగ్గురు చోరీలకు వెళ్లేవారు. చోరీ చేయడంతో పాటు కొన్నిచోట్ల మహిళలపై కూడా అఘాయిత్యాలకు పాల్పడేవారు. దొరికింది దోచుకుని మహిళలపై కూడా దాడులు చేయడం వీరికి పరిపాటే. గంజాయి మత్తులో ఉన్నపుడు వయసుతో సంబంధం లేకుండా మహిళలపట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది. గత వారం లేపాక్షి మండలంలోని అటవీప్రాంతానికి వెళ్లిన ఓ జంటపై - ముగ్గురు వ్యక్తులు అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీ సుల ముందు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది, నిందితులు తెలి పిన విషయాలు విన్న పోలీసులు ముక్కున వేలేసుకున్నారు. ఇన్నేళ్లుగా ఇన్ని దారుణాలు జరుగుతుంటే ఏ న ఒక్కరూ బయటకు రాకపోవడం గమనార్హం,

**పరువుపోతుందని..** కొంతకాలంగా పలువురిపై దుండగులు అఘాయిత్యాలకు పాల్పడుతున్నా.. ఇప్పటి వరకు బాధితులు బయటకు రాక పోవడానికి కారణం పరువు పోతుందన్న ఉద్దేశమేనని పోలీసులు భావిస్తున్నారు. ఒకరిద్దరు పోలీసులకు ఫిర్యాదు చేయాలని భావించినా.. అప్పటి పరిస్థితుల్లో ముందుకు రాలేకపోయినట్లు సమాచారం. ఏది ఏమైనా అత్తాకోడలిపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన నిందితులు.. పోలీ సులకు చెబుతున్న విషయాలు బయట ప్రపంచానికి తెలిస్తే ఏమవుతుందోనన్న భయం కూడా వారిలో ఉండ వచ్చు. ఎందుకంటే ఈ గ్యాంగ్లో మోస్ట్వాంటెండ్ క్రిమి నల్స్ ఉండటంతోపాటు దేనికైనా తెగబడతారు కాబట్టి భయపడి ఉండవచ్చు. ఇలాంటి మానవమృగాలకు ఏ శిక్ష వేసినా తక్కువేనంటూ పోలీసులే చర్చించుకోవడం గమనార్ధకం,

సూర్య

బుధవారం 16 అక్టోబర్, 2024

# ఏపీఈజేయు శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ ఎన్నిక

**శ్రీ సత్యసాయి బ్యూరో అక్టోబర్ 13 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ మరియు జర్నలిస్ట్ యూనియన్ (ఏపీఈజేయు) శ్రీ సత్య సాయి జిల్లా నూతన కమిటీని రాష్ట్ర





అధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి ప్రకటించారు. నూతన జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొట్లపల్లి బాబా (ఎడిటర్, భారత్ రిపోర్టర్ దినపత్రిక), లీగల్ అడ్వైజర్ గా డి శివశంకర్ (ప్రముఖ న్యాయవాది), జిల్లా అధ్యక్షుడిగా మకాన్‌దార్ ఇమ్రాన్ అలీ ఖాన్ (ఎడిటర్, నేషనల్ న్యూస్ రిపోర్టర్ దినపత్రిక), జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్ రామచంద్రా నాయక్ (అసోసియేట్ ఎడిటర్, ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ దినపత్రిక), జిల్లా ఉపాధ్యక్షులుగా శంకర్ (ఎడిటర్, నిఘా చైతన్య దినపత్రిక), జాకీర్ హుస్సేన్ (ఎడిటర్, లీగల్ పాయింట్ దినపత్రిక), కోశాధికారిగా ఎస్ జబీవుల్లా (99 టివి), జిల్లా కార్యదర్శులుగా పి ఎం వట్టెన్న (సూర్య వెలుగు), శేక్షావలి (ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ), జిల్లా కార్యవర్గ సభ్యులుగా నాగరాజు (భారత్ రిపోర్టర్), రమణ (ఎడిటర్, హెచ్ఎంఆర్ న్యూస్), ఖాదర్ బాష (జనం న్యూస్) ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మకాన్‌దార్ ఇమ్రాన్ అలీ ఖాన్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామచంద్రా నాయక్ లు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, వారి సంక్షేమం మరియు రక్షణ కోసం పాటుపడుతామని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన ఏపీఈజెయు రాష్ట్ర అధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి మరియు సీనియర్ పాత్రికేయులు కొట్లపల్లి బాబాకు ధన్యవాదాలు తెలిపారు.

# విచ్చలవిడిగా సారా అమ్మకాలు..!

**చోద్యం చూస్తున్నా ఎక్సైజ్ అధికారులు...?**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 15 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండల కేంద్రంలో సారా విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.పచ్చని



పల్లెల్లో నాటు సారా రక్కసి కోరాలుచాచి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తోంది. పలుమార్లు ఫిర్యాదు చేసినా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. దీంతో అక్రమార్కుల వ్యాపారం సాఫీగా సాగుతోంది కొంతకాలం స్తబ్ధుగా ఉన్న నాటు సారా మళ్లీ జడలు విప్పుతోంది పచ్చని పల్లె జీవనంలో చిచ్చుపెడుతోంది మత్తుకు బానిసలై ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి పల్లెపల్లెనా గుడుంబా గుప్పుమంటోంది మద్యం ధరలు ఎక్కువగా ఉండటంతో మందుబాబులు సారా వైపు ఆసక్తి చూపుతున్నారు. కారుచౌకగా ఇంటి ముందే లభిస్తుండడంతో రాత్రిపగలు లేకుండా నాటు సారా సేవిస్తున్నారు.

**మండలంలో జోరుగా సారా:-** యువత సైతం సారా కు బానిసలుగా మరి అనారోగ్యానికి గురవుతున్నారు గ్రామాలలో విచ్చలవిడిగా నాటు సారా వ్యాపారం కొనసాగుతోంది.ఇంత జరుగుతున్నా ఎక్సైజ్?అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి సారా విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సర్కారు స్పష్టమైన ఆదేశాలు జారీచేసినా పెడచెవిన పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జోరుగా తయారు మద్యం ధరలు పెరగడంతో పేద, మధ్య తరగతి మందుబాబులు తక్కువ ధరలో లభించే నాటు సారా పై ఆసక్తి చూపుతున్నారు ప్లాస్టిక్ కవర్లలో సారా నింపి గుట్టుగా రవాణా చేస్తున్నారు ద్విచక్ర వాహనాలపై గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు సారా తయారీనే వృత్తిగా మల్చుకుని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు గతంలో నాటు సారా తయారీ పెద్దఎత్తున సాగిన రోజుల్లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తయారీకి అడ్డుకట్ట వేసేలా నల్ల బెల్లం క్రయవిక్రయాలపై ఆంక్షలు విధించింది. సారా తయారీపైనే ఆధారపడిన అనేక కుటుంబాలకు వేరే ఉపాధి అవకాశాలు కల్పించారు. ఇటీవల మళ్లీ సారా తయారీ జోరందుకున్నట్లు తెలుస్తోంది. కొందరు కుళ్లిన పండ్లతో సారా తయారు చేస్తుండగా, మరికొందరు పటిక, బెల్లం, కుళ్లిన అరటిపండ్లు, ఇతర మత్తు పదార్థాలను కలిసి సారా తయారు చేసి వ్యాపారం సాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి నాటుసారా వైపు మందుబాబుల చూపు.మద్యం ధరలకు రెక్కలు రావడంతో పేద, మధ్య తరగతి మందుబాబులు తక్కువ ధరకు లభించే నాటుసారా వైపు ఆసక్తి చూపుతున్నారు. మద్యం తాగాలంటే అధిక ధరలు ఉండడంతో నాటుసారా అతి చౌకగా లభించడంతో అటువైపే మొగ్గుచూపుతున్నారు. మండల కేంద్రంతోపాటు కొన్ని గ్రామాలలో నాటు సారా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కొరవడిన నిఘానాటు సారా తయారీ విక్రయాలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించడం లేదని ప్రజలు బహిరంగంగానే మండిపడుతున్నారు.అయితే అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు ,పోలీసులు సారా తయారీ స్థావరాలపై దాడులు చేస్తున్నా మూలాలను విస్మరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సారా తయారీ కేంద్రాలపై దాడులు చేస్తే సారా నుంచి పేద, మధ్య తరగతి కుటుంబాలను కాపాడొచ్చనే వాదనలు ఉన్నాయి. ద్విచక్ర వాహనాలపై నడి రోడ్డుపై యథచ్ఛేగా నాటు సారా ను తరలిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సారా నియంత్రణపై ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడండి

**ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు/ కోవూరు అక్టోబర్ 15 సూర్య న్యూస్** రానున్న రెండు రోజులు అధికారులు, నాయకులు ఇదే సమన్వయంతో పని చేయాలి, నియోజకవర్గస్థాయి సమాచారాన్ని



ఎప్పటికప్పుడు నాకు అందించండి. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు ఎమ్మెల్యే నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నియోజక వర్గ ప్రజలు, స్థానికులు ఎటువంటి ఇబ్బందులు పడకు ండా కోవూరు నియోజక వర్గంలోని అధికారులు, నాయకులు ఎంతో సమన్వయంతో పనిచేస్తున్నారు. రానున్న రెండు రోజులు కూడా వర్షాలు ఇదే స్థాయిలో ఉండొచ్చు.కావున అధికారులు, నాయకులు గత రెండు రోజుల నుంచి ఎలా అయితే సమన్వయంతో పని చేశారో, ఈ రెండు రోజులు కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు, తీర ప్రాంత పంచాయతీలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నియోజకవర్గస్థాయిలో వర్ష ప్రభావిత ప్రాంతాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తనకు అందించాలని ఇటు అధికారులను, అలాగే పంచాయతీ స్థాయిలో తీర ప్రాంతాలు మరియు మండల పంచాయతీల యందు వర్ష ప్రభావిత ప్రాంతాల సమాచారాన్ని తనకు ఎప్పటికప్పుడు అందించాలని అటు మండల స్థాయి నాయకులను కోరారు. నియోజకవర్గస్థాయిలో నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయార్థం ఎమ్మెల్యే కార్యాలయం నందు 7989974707 టోల్ ఫ్రీ నెంబర్ ప్రారంభించడం జరిగినది.

# గుంటూరులో ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం

**చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య సమక్షంలో...**







**పెనుకొండ అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలోని గుట్టూరు గ్రామంలో మంగళవారం అమ్మవారి జ్యోతుల ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ సోమందేపల్లి చౌడేశ్వరి అమ్మవారి ఆలయ కమిటి,తొగటవీర క్షత్రీయ సంఘం %ఒ% జ్యోతి సంఘం సభ్యులు,అమ్మవారి జ్యోతులతో గ్రామంలో నృత్యం చేసారు. ఎన్నో ఏళ్ల తర్వాత మొట్టమొదటిసారి జరుగుతున్న జ్యోతోత్సవం ను భక్తులు కళ్ళారా చూసి మైమరచిపోయారు.ఈ కార్యక్రమంలో తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షుడు సిసి హరీ,జ్యోతికమిటీ సభ్యులు,రంగన గోపాల్,మహేంద్ర,పల్లా నరసింహులు, గుట్టురు కు చెందిన వందలాదిమంది భక్తాలు, శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవంలో పాల్గొన్నారు.

# 15 లక్షలు నిధులు సీసీ రోడ్ మంజూరు

**పెద్దమర్రివీడు గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం**

**గోనెగండ్ల అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండలం పెద్దమర్రివీడు గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి శ్రీకారం చుట్టారు.సిసి రోడ్డు అభివృద్ధి పనులు



చేసేందుకు బీవీ జయ నాగేశ్వరరెడ్డి గారు ఉపాధి హామీ పథకం కింద 15 లక్షలు నిధులు మంజూరు చేయించారనీ, ఈ సందర్భంగా పెద్దమర్రివీడు గ్రామంలో ఎంపీడీవో మణి మంజీరా మేడం గారు,పిఆర్ ఏఈ శంకర్ గారు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి సిసి రోడ్డుకు భూమి పూజ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పల్లె నిద్ర కార్యక్రమంలో నాలుగు రోజులు ఇక్కడే బస చేసి,గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తెలుసుకుని,ఆటో డ్రైవర్లు,ప్రజలు కోరిక మేరకు గెలిచిన వెంటనే ఈ రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చారనీ వారు తెలిపారు. గెలిచిన నాలుగు నెలల లోపు ఇక్కడ సిసి రోడ్డు మంజూరు అవ్వడం వలన ఆటో డ్రైవర్లు,ప్రజలు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరరెడ్డి గారికి ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పెద్దమర్రివీడు గ్రామ టిడిపి నాయకులు మాదిగ నాగరాజు,మల్లేసు,ప్రభుదాసు,రాముడు, హనుమన్న, యేసోపు,శ్రీరాములు అలాగే ఉపాధి హామీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేనలోకి వలసల వెల్లువ



**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 15 సూర్య న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేనలోకి వలసలు కొనసాగుతున్నాయని మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండల అధ్యక్షులు గాదెల రామారావు గోపినేనిపాలెం గ్రామనికి చెందిన కోమటి వెంకటేశ్వరరావు గింజుపల్లి అచ్చయ్య పోనకల గోపి మరియు జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామానికి చెందిన మీసాల రాజు రామిశెట్టి రామారావు గొర్రెపాటి సుదర్శన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి జనసేన పార్టీలోకి రాష్ట్ర నాయకులు, మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో జగ్గయ్యపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

# మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఘనంగా జయంతి వేడుకలు

**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 15 సూర్య న్యూస్:** రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి తేతలి సత్య సౌందర్యలు



కలిసి కళాశాల లైబ్రరీలో ఏర్పాటుచేసిన ఏపీజే అబ్దుల్ కలాం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ మిస్సైల్ మెన్ గా అబ్దుల్ కలాం గారిని మన భారతదేశం మరియు యావత్ ప్రపంచం కొనియాడతారని, ఆయనకు విద్యార్థులకు పాఠాలు చెప్పడం అంటే చాలా ఇష్టమని అలా పాటలు చెప్పడానికి ఒక విశ్వవిద్యాలయం నకు వెళ్లి అక్కడే కుప్పకూలిపోయారని అన్నారు.ప్రిన్సిపల్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం గారు నిరుపేద కుటుంబంలో జన్మించినా దేశమంతా గర్వించదగ్గ స్థాయికి ఎదిగారని దానిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. కాకతాళీయంగా అబ్దుల్ కలాం గారి జయంతి రోజే ప్రపంచ విద్యార్థుల దినోత్సవం కూడా జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ. డి. వీర వెంకట్రావు, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కే. సుధారాణి, అధ్యాపకులు మీనాక్షి, సాయి కుమారి, శ్రావణి, విజయ కరుణ, లైబ్రేరియన్ విజయవేణి మరియు కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

**లారీ అతివేగంగా ఢీకొనడంతో మోటార్ సైకిల్‌పై వస్తున్న**

# ఉపాధ్యాయుడు మృతి

**గోపాలపురం అక్టోబర్ 15 సూర్య న్యూస్** లారీ అతి వేగంగా వచ్చి మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఉపాధ్యాయుడు కొనకళ్ళ గణేష్ కుమార్(42) మృతి చెందినట్లు ఎస్సై కే సతీష్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.



బొర్రంపాలెం గ్రామానికి చెందిన కొనకళ్ళ గణేష్ కుమార్ అనే వ్యక్తి బ్రాహ్మణగూడెం హైస్కూల్ నందు టీచర్ గా పని చేస్తున్నట్లు, తన భార్య, పాప తో కలిసి సమిశ్రగూడెంలో నివాసం ఉంటున్న ట్లు, అంతట మంగళవారం నాడు స్కూల్ కి సెలవు పెట్టి బొర్రంపాలెం సొంత గ్రామం తను మోటార్ సైకిల్ మీద వెళ్తుండగా, గోపాలపురం హైవే రోడ్డు ప్రక్కనగల అమరావతి కాటా వద్దకు వచ్చేసరికి కొనకళ్ళ .గణేష్ కుమార్ నడుపుతున్న మోటార్ సైకిల్ కు ఎదురుగా కొయ్యలగూడెం వైపు నుండి గోపాలపురం వస్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వచ్చి డీ కొట్టడంతో గణేష్ కుమార్ కి బలమైన గాయాలు కాగా, గోపాలపురం సామాజిక కేంద్రానికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అనంతరం అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం రాజమండ్రిలో గల బొల్లినేని హాస్పిటల్ తీసుకొని వెళ్లే సరికి మార్గం మధ్యలో కొనకళ్ళ గణేష్ కుమార్(మృతుడు ) మరణించినట్లు డ్యూటీ డాక్టర్ పరీక్షించి నిర్ధారించినారని, తెలిపారు. మృతుడు భార్య కొనకళ్ళ .బేబీ ఆదిలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు పై గోపాలపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసు కె. సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు పిపిటి కిట్లు పంపిణీ

**గుత్తి అక్టోబర్ 15 సూర్య న్యూస్** గుత్తి మున్సిపల్ ఆఫీసు నందు మునిసిపల్ వర్కర్లకు నేషనల్ సఫాయి కార్మిక చారి ఫెడరేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా పిపిటి కిట్లను పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ బి జబ్బర్ మియా ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సఫాయి కార్మిక చారి చేసే వర్కర్ల రక్షణార్థం పిపిటి కిట్లు పంపిణీ చేశామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ పి రాంబాబు సానిటరీ ఇన్స పెక్టర్ మహబూబ్ బాషా టిపిబిఓ అయ్యప్ప స్వామి హెల్త్ అసిస్టెంట్ నెట్టికల్లు సానిటేషన్ సెక్రటరీలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





**ప్రశాంతమ్మకు గంగపుత్రుల**

# కుటుంబాల ధన్యవాదాలు

**ఆవుల వాసు విడవలూరు టిడిపి నాయకులు**

**విడవలూరు అక్టోబర్ 15 సూర్య న్యూస్** కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాల మేరకు నిన్నటి నుండి అనగా సోమవారం మొదలుకొని తుఫాను ప్రభావం ఉన్న ప్రాంతాలను సందర్శిస్తూ,



మత్స్యకారు కుటుంబాలకు తానున్నానని హామీ ఇస్తూ, వారి బాగోగులను అడిగి తెలుసుకుంటూ, ఎప్పటికప్పుడు అధికారులను నాయకులను సమన్వయం చేస్తూ ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తమపై ప్రశాంతమ్మ చూపిస్తున్నాను శ్రద్ధ మరియు వారి కుటుంబాల పట్ల తీసుకుంటున్న జాగ్రత్త చర్యలకు మత్స్యకార కుటుంబాలు ప్రశాంతమ్మకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని విడవలూరు మండలం నాయకులు ఆవుల వాసు కొనియాడారు.ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు నిన్నటి నుండి విడవలూరు మండలం మత్స్యకార గ్రామాలలో పర్యటిస్తూ వారి బాగోగులు తెలుసుకుంటూ అవసరమైన చోట వారికి సహాయ సహకారాలు అందిస్తూ తమ ఎమ్మెల్యే గారి మాట నిలబెడుతున్న నాయకులకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ ప్రజా సంరక్ష కార్యక్రమంలో స్థానిక నాయకులు రామలింగాపురం పెద్ద కాపు శీనయ్య, గోపి, చిన్ని బాబు, స్కూల్ చైర్మన్ దయా, వెంకీ, రమణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ కి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**విడవలూరు అక్టోబర్ 15 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కొవ్వూరు నియోజకవర్గం విడవలూరు మండలం రామతీర్థంలో తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ సూచించారు. మండలంలోని రామతీర్థం సముద్ర తీరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం తుఫానుగా మారే ప్రభావం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని కడలి కల్లోలంగా మారిందని తెలిపారు. ఈ కారణంగా మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్ళవద్దని సముద్రం ఒడ్డున ఉన్న మత్స్యకారుల వలలు బోట్లను మరింత సురక్షిత ప్రాంతాలకు తరలించి భద్రపరుచుకోవాలని కోరారు. అలల ఉధృతి ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజలందరూ సముద్రం వద్దకు కూడా రావద్దని సూచించారు మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న కారణంగా ప్రజలు, లోతట్ట ప్రాంత వాసులు అప్రమత్తంగా



ఉండాలన్నారు. ఎంపీడీవో నగేష్ కుమార్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావానికి అందరూ అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులను వేటకు వెళ్లకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటామని ఎవ్వరు అవసరమైతేనే బయటికి రండి అని తెలిపారు. పర్యటించారు పుట్టుకూరు పల్లిపాలెం పెన్నా రివర్



ను అలాగే ఊటుకూరు పల్లిపాలెం గ్రామస్తులకు తగు జాగ్రత్తలు చెబుతూ మల్దేవుని పర్యటించి తగు జాగ్రత్తలు తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## 100 పడకలతో కూడిన...
# న్యూరో స్టార్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 15 సూర్య న్యూస్** కాకినాడలో ప్రఖ్యాత న్యూరో హాస్పిటల్ అయిన న్యూరోస్టార్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ 100 బెడ్ల తో కూడిన తమ రెండవ



నూతన భవనాన్ని మరియు డా. అశోక్ కుమార్ ఎండోస్కోపిక్ స్పైన్ సెంటర్ ఈ దసరా సందర్భంగా 13వ తారీఖు ఆదివారం నాడు హాస్పటల్ అధినేత డా.ఎం.అశోక్ (న్యూరో సర్జన్) సమక్షంలో అతిరధ మహారధుల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభిం చడమైనది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎం.పీ ఉదయ్, ఎమ్మెల్యే కొండబాబు, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, రాజకీయ ప్రముఖులు మరియు ప్రముఖ డాక్టర్లచే అంగరంగ వైభవంగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన అతిధులను డా.ఎం.అశోక్ సత్కరించి ఆహ్వానం పలకడం జరిగింది. మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ జ్యోతుల, మరియు డా. జీ.వి.ఎన్.బి.ఆర్ శాస్త్రులు తదితరులు పాల్గొన్నారు. మీడియాతో హాస్పిటల్ అధినేత డా.అశోక్ కుమార్ (న్యూరో సర్జన్) మాట్లాడుతూ న్యూరోస్టార్ హాస్పిటల్ అన్ని రకాల వైద్య సేవలు 24/7 అందించడంలో ఎల్లప్పుడూ ముందుండి గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నో రకాల బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు, ఎన్నో రకాల స్ట్రోక్ కేసులు, ముఖా దవడ సంబంధిత గాయాలు, అన్ని రకాల ఆర్తో సర్జరీలు, ప్లాస్టిక్ సర్జరీలు మరియు సాధారణ సర్జరీలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అతి తక్కువ ఖర్చులోనే అత్యాధునిక సేవలు అందించడంలో న్యూరోస్టార్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. అదే స్ఫూర్తితో ప్రజల ఆశీర్వాదంతో మరొక నూతన భవనం ఏర్పాటు చేసి అందులో 100 బెడ్లు ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి అధునాతన వైద్యం అందించాలనే ఉద్దేశంతో అత్యాధునిక పరికరాలు (లేటెస్ట్ ఎక్విప్మెంట్స్ ) ఏర్పాటు చేసి ఆరు ఆపరేషన్ థియేటర్స్, 40 ఐ సి యు బెడ్స్, సిటి స్కాన్ లాంటి అడ్వాన్స్ ఎక్విప్మెంట్స్ పొందిపరిచి అందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించడానికి న్యూరో స్టార్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ది అలుపెరగని పోరాటం

### ఉద్యమాలతోనే వర్గీకరణ సాదింపు
### వర్గీకరణనే మా చిరుకాలవాంఛా

**పత్తికొండ అక్టోబర్ 15 సూర్య న్యూస్** మాదిగల ఉపకులాల కోసం 30 సంవత్సరాలగా అలుపెరగని పోరాటం మందకృష్ణ మాదిగకే సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార



ప్రతినిధి దండు రామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక కన్యక పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్.ఎస్.పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దండు రామకృష్ణ,ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్,హాజరై వారు మాట్లాడుతూ దేశంలో మాదిగలు వెనకబడి సమయంలో మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ఒక మారుమూల ప్రాంతంలో ఉద్రీకరణ చేసి ప్రతి గ్రామంలో నేను మాదిగను అని చెప్పుకొనే విదంగా గొప్ప స్థాయికి ఎదిగామని అన్నారు.అదేవిధంగా దేశంలో అత్యున్నత స్థాయి గల న్యాయ సుప్రీంకోర్టు ఏ బి సి డి వర్గీకరణ ఆయా రాష్ట్రా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకొని ఏ బి సి డి వర్గీకరణ చేయవచ్చని సుప్రీంకోర్టు తీర్పునిచ్చారని అన్నారు దాన్ని త్వరగా అమలు చేసే విధంగా మాదిగలు మరింత ఉద్రికతంగా ఉద్యమాలను చేపట్టి గ్రామస్థాయి నుండి మాదిగ బిడ్డలైన విద్యావంతులను యువకులను పెద్ద ఎత్తున చైతన్యం చేసి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసేవరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పి పార్టీ పత్తికొండ మండల అధ్యక్షులు ముత్యాలమనోహర్. జే.రవికుమార్. మనోజ్, సూరి ఆంధ్రయ. సజ్జప్ప, గాదిలింగప్ప.రాముడు,తాగూర్,గిడ్డయ్య.భీమన్న.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు
# అందరూ అప్రమత్తంగా ఉండాలి

**తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ రెడ్డి**


**చిన్న గొట్టిగల్లు అక్టోబర్ 15 సూర్య న్యూస్** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రానున్న రెండు మూడు రోజులలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు



అందరూ అప్రమత్తంగా ఉండాలని తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ రెడ్డి అధికారుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం చిన్నగొట్టిగల్లు మండల ప్రభుత్వ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న గొట్టి గల్లు పడమాలమ్మ చెరువు తిప్పి రెడ్డి గారి పల్లి చెరువు లాలో అధికంగా వరద ప్రవాహం జరుగుతుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అంతేకాకుండా చెరువులు కట్ట అతి సమీపమున మట్టి తీసివేసి ఉంటారు. అధిక వర్షపు నీరు కారణంగా కట్ట తెగిపోయే చోట అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అంతేకాకుండా అల్పపీడనం కారణంగా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అంతేకాకుండా మేజర్ పంచాయతీలలో వాటర్ ట్యాంకులు మరియు పైపు లీకేజీలు లేకుండా మరమ్మతులు చేయాలన్నారు. అంతేకాకుండా అల్పపీడనం కారణంగా ఈదురు గాలుల వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. అంతేకాకుండా వర్షాల కారణంగా పశువులు మృతి చెందితే వెంటనే పశువైద్య అధికారులు స్పందించాలని లేనిచో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా మండలములో వర్షాలకు ప్రజలు ఎటువంటి ఇబ్బందులు కలిగిన మండల తాసిల్దార్ కి సమాచారం తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జనార్దన్ రాజు ఎంపీడీవో గిడ్డయ్య ఈఓపిఆర్డి సోమశేఖర్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి ఏవో ధనలక్ష్మి విద్యుత్ ఏఈ రియాజ్, పంచాయతీ సెక్రెటరీ మదనమోహన్ రాజు రామ్మోహన్ ఉప తాసిల్దార్ వాసు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి యాభై వేల రూపాయల విరాళం అందజేత

**గోరంట్ల అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలోని పులేరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురేష్ రెడ్డి పులేరు పంచాయతీలోని మరేడ్డిపల్లి



గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి 50వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోనర్సిరెడ్డి, ప్రతాప్ సింగ్, వెంకటేష్, ఆంజనేయులు, వెంకటేష్, హరీష్, అనిల్, ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు, దేవాలయ నిర్మాణానికి 50వేల విరాళాన్ని అందించిన సురేష్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ముంపు లో భాగమైన ఇందుకూరు రేంజి చిన్నరమణయ్య పేట గ్రామంలో టేకు చెట్లు మాయం

### అటవీ శాఖ పరిధిలో సుమారు 100 టేకు చెట్లు మాయం..!...టేకు కలప అక్రమ రవాణాను ప్రోత్సహిస్తున్న ఫారెస్ట్ అధికారులు..!
### 20 రోజులు గడుస్తున్న ఉన్నతాధికారుల మౌనం..?...రెచ్చిపోతున్న దళారీలు స్మగ్లర్లు..!

**తూర్పుగోదావరి /దేవీపట్నం అక్టోబర్ 15 సూర్య న్యూస్:** రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలంలో ముంపు లో భాగమైన ఇందుకూరు రేంజి చిన్నరమణయ్య




పేట గ్రామంలో అటవీ శాఖ పరిధిలో సుమారు 100 టేకు చెట్లు మాయం చేసిన వారిలో పెద్ద పెద్ద అధికారులు ప్రమేయం ఉందని దానికి సంబంధించిన లక్షలాది రూపాయల నగదు చాలామంది అధికారులు చేతులు మారాయన విషయం బయటకి పోక్కడంతో కొంతమంది అధికారుల్లో గుబులు మొదలయింది. ఇందుకూరు రేంజి చిన్న రమణయ్య పేట సెక్షన్ లో చాలా ఏళ్లుగా సుమారు 100 నుంచి 115 చెట్లు వరకు ఉండేవి అయితే చిన్న రమణయ్యపేట గ్రామస్తులు అందరూ ముంపు లో భాగంగా మైదాన ప్రాంతాలలో ఉండగా ఫారెస్ట్ అధికారులు కొంతమంది అక్రమార్కులతో చేతులు కలిపి సుమారు 100 చెట్లను మాయం చేశారు. చెట్లను మిషన్లులతో కోసి ట్రాక్టర్ల



పై ఎక్కించి దండంగి కాలువ వరకు తీసుకొని వచ్చి కచ్చులూరు గ్రామానికి చెందిన ఒక బోటు,పోచమ్మ గండి కి చెందిన మరొక బోటులో ఈ చెట్లను పరగశనిపాడు గ్రామంలో ఉన్న రేవు వద్దకు తరలించి అక్కడ నుంచి బొలెరో వాహనంలో సీతానగరానికి చెందిన ఒక బడా స్మగ్లర్ అక్కడ నుండి బొలెరో వాహనాలపై మైదాన ప్రాంతాలకు తరలించడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ వ్యవహారంలో లక్షలది రూపాయలు చేతులు మారడం ఈ దందా వెనక అధికార పార్టీ కి చెందిన ఇద్దరు నేతలు ఉండడం ఇదంతా తెలిసిన ఉన్నత అధికారులు చర్యలు చేపట్టకపోవడం వెనక రహస్యాలు తెలియాలి.ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు మాట్లాడకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. ఈ విషయంపై స్పందించని యెడల ఫారెస్ట్ అధికారులు మరియు ఉన్నతాధికారులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు ఫారెస్ట్ చీఫ్ వద్దకు వ్యవహారాన్ని తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు తెలియజేశారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం
# జయంతి వేడుకలు

**అబ్దుల్ కలాం సేవలను కొనియాడిన కొత్త కొండబాబు**

**కాకినాడ బ్యూరో /జగ్గంపేట అక్టోబర్ 15 సూర్య న్యూస్** జగ్గంపేట గ్రామీణ గ్రంధాలయం ఆవరణలో గ్రంధాలయ అధికారి కె. ఉదయ భాస్కరరావు ఆధ్వర్యంలో



మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు ముఖ్య అతిథిగా హాజరై ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఏ పి.జె. అబ్దుల్ కలామ్ 1931 అక్టోబరు 15 జన్మించారని భారత 11 వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందాడు. ఆయన దేశ రక్షణ కోసం క్షిపణి తయారు చేయడంలో శాస్త్రవేత్తగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సలాది వెంకటేశ్వరరావు, చంద్రమౌళి వెంకట శాస్త్రి, బల్లనాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# 14 కాసుల బంగారం 20 వేలు నగదు

### స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు
### 24 గంటలో నిందితుడు పట్టుకున్న ఎస్ఐ

**తూర్పుగోదావరి /రాజానగరం అక్టోబర్ 15 సూర్య న్యూస్:** ఇంటికి తరుచూ వస్తున్న వ్యక్తి ఎవరు లేకపోవడంతో దొంగతనానికి పాల్పడ్డాడు. అతన్ని అరెస్టు చేసి మంగళవారం



కోర్టుకు తరలించారు. వివరాల్లోకి వెళితే రాజానగరం సిఐ ఎస్. ప్రసన్న వీరయ్య గౌడ్ విలేకరుల సమావే శంలో వివరాలు వెల్లడించారు. మండ లంలో కానవరంలో సంగిశెట్టి సీతా రామాంజనే యులు భవానీ మాల వేసు కోవడంతో గ్రామంలో పడి పూజకు కుటుంబంతో ఈ నెల 3వ తేదీ రాత్రి 8.30 వెళ్లాడు. తిరిగి రాత్రి 12.30 వచ్చేసరికి ఇంట్లో ఉన్న 14 కాసుల బంగారం వస్తువులు బ్రాస్లెట్, నెక్ లీస్, రెండు ఉంగరాలు రూ.20 వేలు నగదు దొంగతనానికి గురైనట్లు గుర్తించాడు. దీనిపై ఇతను పోలీసులు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎక్కువగా సీతారామాంజనేయులు ఇంటికి ఎవరు వెళ్ళారు అనే కోణంలో దర్యాప్తు చేపట్టగా గ్రామానికి చెందిన సంగిశెట్టి శివన్నారాయణ నిందితుడుగా గుర్తించారు. దొంగిలించిన బంగారం వస్తువులు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. నిందితుడు 5 కాసులు రాజమండ్రి లో అమ్మేగా మిగిలిన 9 కాసులు, రూ.10 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. బంగారం విలువ ఒక లక్షా 50 వేలు రూపాయలు ఉంటుందని చెప్పారు.నిందితులను త్వరగా గుర్తించి అరెస్టు చేసినందుకు ఎస్ఐ మనోహర్ సిబ్బందిని సిఐ అభినందించారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

**- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**వీరులపాడు/ అల్లూరు అక్టోబర్ 15 సూర్య న్యూస్ :** నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం ఉదయం వీరులపాడు మండలం అల్లూరు పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రతి ఒక్కరి నుంచి సౌమ్య వినతులు



స్వీకరించారు.వారి సమస్యలు ఓప్పిగా విన్న ఆమె వాటిని పరిష్కరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ క్రమంలోనే పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాలలో మళ్లీ కొత్త వెలుగులు

**సమావేశంలో మాట్లాడుతున్న మేకపాటి మాల్యాద్రి నాయుడు**

**దుత్తలూరు అక్టోబర్15 సూర్య న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం లోని గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలలో మళ్లీ కొత్త వెలుగులు చిగురిస్తున్నాయని భారతీయ



జనతా పార్టీ కిసాన్ మోర్చా నెల్లూరు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి నాయుడు అన్నారు.నర్రవాడ తన కార్యాలయంలో మాట్లాడుతూ, గత ఐదేళ్లగా గ్రామాలలో దూరమైన అభివృద్ధి కార్యక్రమాలకు ఇప్పుడు రెక్కలు వస్తున్నాయి అన్నారు. గ్రామాల అభివృద్ధికి మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామాలలో కూటమిప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలలో పండుగ వాతావరణం ఉందని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నాయకత్వంలో ఉదయగిరిలో వలసలు ఆపి అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారని ఆయన తెలియజేశారు .

## వాడి వేడిగా నందిగామ మండల పరిషత్
# సర్వసభ్య సమావేశం


**నందిగామ అక్టోబర్ 15 సూర్య న్యూస్:** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ ఆకుల హనుమంతరావు ( రంగ) ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది.ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు గ్రామాలకు




సంబంధించిన అనేక సమస్యల పై ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను నిలదీశారు.కొంతమంది అధికారులు సమావేశానికి గైర్హాజరు అవ్వటంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచులు ఎంపీటీసీలు. ప్రజా ప్రతినిధులు. ముఖ్యంగా విద్యుత్తు, తాగు,సాగు నీటిపారుదల, రహదారులు అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పందించని తనం పై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, ఆయాశాఖలకు సంబంధించిన అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయం, అంగన్వాడి భవనా లని ప్రారంభించినమంత్రి పొంగులేటి







**బూర్గంపాడు అక్టోబర్15 సూర్య న్యూస్:** సుమారు 32 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేసిన గ్రామపంచాయతీ కార్యాలయం అంగన్వాడి భవనాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు.పలువురు ఈఎస్ఐ భవన నిర్మాణం, చేయాలని పోడి భూములకు పట్టాలు ఇవ్వాలని పలు సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు మంత్రికి స్థానికులు ఇచ్చారు. తప్పకుండా తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

**పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన టిఎన్టియూసి,మిత్రపక్షాలు...**

పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల నిమిత్తం బూర్గంపాడు మండలం సారపాక, తాళ్ల గొమ్మూరు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస రెడ్డికి ఈఎస్ఐ ఆసుప త్రి నిర్మాణం కొరకు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ సారపాక పారిశ్రామిక ప్రాంతం కావడం వలన ఐటీసీ కర్మాగారం లో ఉపాధి పొందే అనేక మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపయోగదాయకమైన అన్ని సదుపాయాలతో కూడిన ఈఎస్ఐ ఆసుపత్రి,అంబులెన్స్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి , మిత్ర పక్షాల అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్,రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి పోటు రంగారావు,బూర్గంపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## విజన్ హైస్కూల్లో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం

# 92వ జయంతి వేడుకలు

**యాడికి అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలో ఉన్న విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు అబ్దుల్ కలామ్ జయంతి ని పురస్కరించుకొని విజన్ హైస్కూల్



విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అయన జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. విద్యార్థులు ఆయన జీవిత చరిత్రను చెబుతూ నృత్య ప్రదర్శనలు చేశారు..అలాగే వరల్డ్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమంను నిర్వహించి విద్యార్థులకు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణ కొరకు కొన్ని జాగ్రత్తలను ఎలా తీసుకోవాలి అని వివరించారు. విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ కలామ్ గారు చిన్నప్పుడు ఉదయం 4గంటలకే లేచి పేపర్ బాయ్ గా పనిచేస్తూ ట్యూషన్ కెళ్ళి చదువుకున్నారని,ఆయన భౌతిక శాస్త్రంలో పట్టా పొంది భారత రక్షణ రంగంలో పనిచేసి క్షిపణి లను కనుగొని "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా" పేరు గావించారని , హృదయానికి వేసే స్టంట్ ను రాజు తో కలసి కనుగొన్నారని,అలాగే ట్యాబ్ ను కనుగొని దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలామ్ అని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో విజన్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు సంరక్షణ కరువైందని

# బస్తర్ కలెక్టర్ కు వినతి

**రాష్ట్ర జర్నలిస్టుల మహా సంఘం అధ్యక్షుడు సునిల్ యాదవ్**

**చర్ల అక్టోబర్ 15 సూర్య న్యూస్ :** సమాజంలో జర్నలిస్టులకు అభద్రత భావం పెరిగిందని, రక్షణ కరువైందని గగ్గోలు పెడుతూ బుధవారంనాడు రాష్ట్ర జర్నలిస్టుల



మహా సంఘం అధ్యక్షుడు సునిల్ యాదవ్ బస్తర్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించుకున్నారు. రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లా కలెక్టరేట్లలో విలేఖర్లను కాపాడుకోవాలని కోరుతూ మెమోరాండంలు అందజేయడం జరిగింది. ఈ వినతి పత్రంలో ముఖ్యంగా జర్నలిస్టులకు రక్షణతోపాటు వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవాలని, వారి కోసం ప్రత్యేకంగా సంరక్షణ చట్టం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఛత్తీసఢ్ లో సంఘ వ్యతిరేక అంశాలు, నేర చరిత్రగల నేతలు, అధికారులను జర్నలిస్టులు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇంకా మద్యం, రియల్ ఎస్టేట్, మార్బుల్ మాఫియా ద్వారా విలేఖర్లను తరచు బెదిరించడం జరుగుతుందని, దీని వల్ల వారి సంరక్షణ ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పరిరక్షణ చట్టంపై పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని అందులో పేర్కొనడం జరిగింది. వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర సలహాదారుడు ఛత్తీస్గఢ్ రాష్ట్ర సలహాదారుడు షేక్ నసీం ఖురేషి, జిల్లా అధ్యక్షులు కుమార్ పటేల్, ఉపాధ్యక్షులు ప్రహ్లాద్ ప్రసాద్ పాండే, జనరల్, సెక్రటరీ కెమేంద్ర సింహ్ ఠాకుర్, సెక్రటరీ ఓం సాహు, తరుణ్ పాడి, కరణ్ సింహ్, సౌరభ్ సేన్, కమలేష్ త్రివేది, పురస్సింహ్, హితేష్ శర్మ జీవన్ కశ్యప్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉన్న వ్యక్తిపైకి

# ఎక్కిన కొండచిలువ..

**కాపాడిన స్థానికులు**



**కర్నూలు /అవుకు అక్టోబర్ 15సూర్య న్యూస్** మండల పరిధిలో ని సింగనపల్లికి చెందిన లారీ డ్రైవర్ డ్యూటీ దిగి ఫుల్లుగా మద్యం సేవించాడు. మద్యం బాగా ఎక్కడంతో ఇంటికి వెళ్లలేక..ఓ చోట అరుగుపై కూర్చున్నాడు. మద్యం మత్తులో తూగుతూ ఉండిపోయాడు. అయితే పక్కనే ఉన్న పొదల్లో నుంచి ఓ కొండ చిలువ..సదరు వ్యక్తి మీదకు ఎక్కిన అతనికి ఏమీ తెలియలేదు. కొంతసేపటికి కొండచిలువతో ఉన్న లారీ డ్రైవర్‌ను చూసిన స్థానికులు..కట్టెల సహాయంతో పక్కకు లాగేశారు. ఒంటిపై కొండచిలువ నాట్యం చేస్తున్నా లారీ డ్రైవర్‌కు స్పర్శ తెలియకపోవడంతో ఇలా ఉన్నాడేంటి అంటూ గ్రామస్తులు నవ్వుకున్నారు.

# బోయపాలెం వద్ద ప్రమాదం


**గుంటూరు యువతి దుర్మరణం**



**చిలకలూరిపేట అక్టోబర్ 15సూర్య న్యూస్ :** ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపాలెం వద్ద జాతీయ రహదారి పై మంగళవారం మధ్యాహ్నం ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న కారుని ఢీకొట్టి స్కూటీ పై వెళ్తున్న యువతి మరణించింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని యువతి మృతదేహాన్ని రుద్ర ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని శవాగారానికి తరలించారు. మృతిచెందిన యువతి పొన్నూరు రోడ్డుచినబజార్ కు చెందిన పర్వీన్ (16)గా పోలీసులు నిర్ధారించారు.

## మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు జన్మదిన వేడుకలు

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 15 సూర్య న్యూస్** టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ, న్యాయవాది దాసరి ప్రతాప్ నాయుడు జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు



కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం పట్టణంలోని తన కార్యాలయంలో టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు కు పూలమాల తో సత్కరించి సన్మానించారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు నారాయణస్వామి, శ్రీనివాసులును మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా కలిసి స్వీట్లను తినిపించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఘనంగా ఆయుఆరోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తి భావంతో,గొరవయ్యల క్రీడలతో మార్మోగిన దేవరగట్టు

## 51 జరికీలకు గొలుసు తెంపిన బల్లూరు గొరవయ్య గాదిలింగ

**హొళగుంద అక్టోబర్ 15 సూర్య న్యూస్:** రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు దసరా



బన్నీ ఉత్సవాలలో భాగంగా మధ్య ఘట్టమైన మరియు అందరినీ ఆకట్టుకునే గురవయ్యల గొలుసు తెంపే కార్యక్రమం మంగళవారం గురవయ్యల నృత్యాలతో క్రీడలకు భక్తి భావాన్ని పెంచుతూ తనువును ఊగిస్తూ ఢమరుకనాదాలు , మనసును రంజింప చేసే పిల్లనగ్రోవి పాటలు తదితర నృత్యాలతో దేవరగట్టు ప్రాంతం హోరెత్తింది. ముందుగా దేవరగట్టులో ఎత్తైన కొండపై వెలసిన శ్రీ మాల సహిత మల్లేశ్వర స్వామికి భక్తులు ఎంతో భక్తి భావంతో పూజలు జరిపి, సింహాసన కట్ట వద్ద ఏర్పాటుచేసిన స్వామి వారి విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపి గురవయ్య నృత్యాలను ప్రారంభించారు. గురవయ్యల తమ సాంప్రదాయ నృత్యాలు



చేస్తూ వసంతోత్సవం కంకణ విసర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లనగ్రోవి అరకనాధాలు త్రిశూలం చేతబట్టి భయపడతాంగా ముత్యాలు చేసి చాణీలతో కొట్టుకుంటూ ఉద్వేగంగా మల్లేశ్వరుని స్తుతిని ఆడుతూ చూపరులను ఆకట్టుకున్నారు.

**ఆద్యంతం అబ్బురపరిచిన గొలుసు తెంపే కార్యక్రమం ..** దేవరగట్టులో అందరిని ఆకట్టుకునే కార్యక్రమం అంటేనే గురవయ్యాల గొలుసు తెంపే కార్యక్రమం. ఈ ఘట్టాన్ని ముఖ్యంగా హాలహర్వి మండలం బల్లూరు గ్రామానికి చెందిన గురవయ్య గాదిలింగప్ప 20 కేజీల బరువున్న గొలుసును 51 జటికీలకు తెంపి,అందరిని ఆశ్చర్యపరిచాడు. అయితే ఈసారి



51 జటికీలకు తెంపిన గొలుసును చూసి గురవయ్యలంతా అబ్బురపడ్డారు. ఎందుకంటే కేవలం పదులలోపు జటికీలతో తెగిపోయే గొలుసు కాస్త 51 జటికీలకు తెగటంతో ఇది దేనికి సంకేతం అని అందరు మాట్లాడుకున్నారు. అనంతరం దేవదాసుల క్రీడోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నేరనికి గ్రామానికి చెందిన ఒక సామాజిక వర్గం ప్రజలు బసవినులను ఎత్తుకొని నృత్యాలు చేశారు. అనంతరం రంగు నీళ్లను భక్తులపై చెల్లి వసంతోత్సవం కంకణ విసర్జన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## వేములపాడు గ్రామంలో ఘనంగా గార్మి నెల

# ప్రారంభోత్సవ వేడుకలు

**యాడికి అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో మంగళవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్యార్మి నెల ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా





జరిగాయి. ఉదయం 10 గంటల నుండి మాబు సుబహాని దస్తగిరి స్వాముల వారి పూలషేరా మరియు జెండాలు మేళ తాళాలతో ఘనంగా ఊరేగింపు జరిపారు. అనంతరం ముల్లా మహబూబ్బి కుటుంబీకుల నుండి అందించిన వెండి దీపాలను భక్తిశ్రద్ధలతో వెలిగించి, గురువు సర్దార్ వలి హాఫిజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు, గురువుగారు ప్రార్థిస్తూ అందరూ బాగుండాలని, వర్షం బాగా కురవాలని ఈ సంవత్సరం పంటలు బాగా పండాలని అల్లాని వేడుకున్నారు. అలాగే గ్రామస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, స్వామివారి దీపాలను దర్శించుకుని తమ తమ మొక్కుబడులను భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. అనంతరం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు స్వామివారి పవిత్ర మలీదా ప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వేములపాడు గ్రామ ప్రజలతోపాటు, ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని దస్తగిరి స్వాములవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మండలంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 15 సూర్య న్యూస్** మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొర్రపాడు పరిధిలో గల రేకులకుంట హెల్త్ వెల్ నేస్ కేంద్రం నందు వైద్యాధికారి డా ఆర్



వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శానిటరీ వర్కర్స్ వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు 24 మంది శానిటరీ వర్కర్స్ అలాగే 42 మంది వారి కుటుంబ సభ్యులకు రక్త పోటు మధుమేహం కంటి చూపు చర్మం సంబంధించిన పరీక్షలు జరిపారు వ్యాధులకు చికిత్స చేసి వారికి మందులు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ శానిటరీ వర్కర్స్ అందరూ వ్యక్తి పరిశుభ్రత విధంగా పాటించాలని గ్రామంలో పరిశుభ్రత చేసినప్పుడు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ప్రతినెల తప్పకుండా అందరూ ఆరోగ్య పరీక్షలో చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు టీ మోహన్ బాబు సి హెచ్ ఓ ,యం పర్వీన్ హెచ్ ఈ, ప్రసాద్ ఆప్తలమిక్ ఆఫీసర్ ఎం ఎల్ పి ఎస్ రమహరిక,రమ్య, హెబ్సి బా,కల్పన ,ఏఎన్ఎం నాగరత్నమ్మ, ఆశాలు సరస్వతి,ఊర్మిళ,శోభ, పక్రూబి పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన

# ఆర్టీవో భరత్ నాయక్

**పత్తికొండ అక్టోబర్ 15 సూర్య న్యూస్** పత్తికొండ రెవెన్యూ డివిజన్ అధికారిగా భరత్ నాయక్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న సంద ర్భంగా పత్తికొండ శాసనస భ్యులు కెఈ.శ్యామ్ కుమార్



ను మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే గారికి బొకే సమర్పించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్తికొండ రెవెన్యూ డివిజన్లో ఉన్న ప్రజలకు రెవెన్యూ పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా విధులు నిర్వహిస్తామని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఆర్వో కేసులు కూడా త్వరగా పూర్తి చేసి రెవెన్యూ డివిజన్ అభివృద్ధికి కృషిచేస్తామని తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వం లో పల్లె పండుగ వారోత్సవాల్లో

# ఎంపీపీ దాసరి సునీత

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 15 సూర్య న్యూస్** సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు బుక్కరాయసముద్రం మండలం చెన్నంపల్లి, కే కే అగ్రహారం





గ్రామపంచాయతీ నందు "పల్లె పండుగ" వారోత్సవాల్లో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో చేపట్టిన భూమి పూజ కార్యక్రమానికి మండల అధ్యక్షులు దాసరి సునీత మరియు సర్పంచ్ మల్లికార్జున పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జై సాల్మన్ ఈవోపీఆర్డి సదాశివ పిఆర్జెఇ మద్దిలేటి , మండలం ఇంజనీరింగ్ శివరామ కృష్ణ ,టెక్నికల్ అసిస్టెంట హె క్రిష్టప్ప,జి కుళ్లాయి స్వామి , పంచాయతీ సెక్రటరీ ,ఇంజనీర్ అసిస్టెంట్, మండల నాయకులు మల్లికార్జున రెడ్డి కుళ్లాయి రెడ్డిగారు ,శ్రీకాంత్ రెడ్డి , బుల్లె నారాయణ స్వామి గోవిందా రెడ్డి రాము గారు,సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్లు, ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జెడి రవి ని అవినీతిపై విచారణ జలపాలి

## ఆర్ జె డి రవి అవినీతి అక్రమాలపై పోస్టర్ విడుదల...విద్యార్థి యువజన సంఘాల డిమాండ్

**ప్రొద్దుటూరు అక్టోబర్ 15 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని పాలిటెక్నికల్ కళాశాల నందు విద్యార్థి యువజన సంఘాల నాయకులు జగదీష్,ఓబులేసు కత్తి,నాగరాజు,రమేష్ ఏఐఎస్ఎఫ్, పి ఎస్ వై ఎఫ్ ఎన్ డి ఎస్ ఎఫ్ ల ఆధ్వర్యంలో ఆర్జెడి రవి అవినీతి అక్రమాలపై పోస్టర్ల కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా నాయకులు ఆర్జెడి ని ఉద్దేశించి మాట్లాడుతూ కడప జిల్లా ఇంటర్మీడియట్ ప్రాంతీయ సంయుక్త కళాశాలల అధికారిగా కొనసాగుతున్న రవి ని వెంటనే ప్రభుత్వం సరెండర్ చేసుకోవాలని ఆయన చేసిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఆయన కడప జిల్లాలో ఒక కళాశాలకు ప్రిన్సిపాల్ గా ఉంటూ దాదాపు 15 ఏళ్లుగా ఆర్ఐఓ గా ,డివిఈఓ గా ఆర్ జెడిగా కొనసాగుతూ ఎయిడెడ్ ప్రభుత్వ లెక్చరర్ల పోస్టుల నుండి టైపిస్టు ,కాంట్రాక్ట్ లెక్చరర్ జూనియర్ అసిస్టెంట్ పోస్టుల వరకు అక్రమ మామూళ్లకు తెరలేపి ఇంటర్మీడియట్ విద్యను అవినీతిమయం లోకి నెట్టడంలో ఈయన రాయలసీమ ప్రాంతంలో కీలక పాత్ర పోషించారు అలాగే గతంలో కడప బాలుర కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ ఉన్నప్పుడు అక్కడ పని చేస్తే ఒక లెక్చరర్ రామకృష్ణారెడ్డి అనే ఆయన అమ్మాయిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినందుకు ఆయనను ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన ఆర్ఐఓ హోదాలో రవి అతడిని వెనుకేసు కొని రావడము అతను కూడా ఆ కేసులో కీలక బాధ్యత వహిస్తూ కేసు నమోదు కావడం జరిగినది. ఈ విషయంపై వాయిదాలకు కూడా తిరుగుతున్నారు చాలా కళాశాల నందు నాడు -నేడు




పనులు జరిగిన దాంట్లో ఎటువంటి విజిట్ చేయకుండా ఆ కళాశాలలో బిల్లు చేసుకున్న కూడా ఆ బిల్లులను తిరిగి ప్రభుత్వానికి ఇవ్వడంలో ఈయన కృషి చేయలేదు కర్నూలు లో ఆర్ఐఓ గురురాజ శెట్టి గారు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రైవేటు కాలేజీలకు వత్తాసు పలుకుతున్నారని బదిలీ పోస్టుల వ్యవహారంలో లెక్చరాలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని నంద్యాల పట్టణంలోని వెలాసిటీ ఒక ప్రవేటు జూనియర్ కళాశాలకు ఎటువంటి సదుపాయాలు లేకున్నా ఆ కాలేజీ యాజమాన్యం విచ్చలవిడిగా డబ్బులు రాబడుతున్నఈ విషయాన్ని అక్కడ విద్యార్థి సంఘాలు ఆర్జెడి గారికి ఫిర్యాదు చేస్తే ఆర్జెడి గారు తూతూ మంత్రంగా విచారణను ముగింపు చేసి అక్కడ కూడ అవినీతికి తెర లేపడం జరిగింది ఈయన ప్రస్తుతం కడప జిల్లాలోని వీరప్పనాయుని పల్లె ప్రిన్సిపాల్ గా కొనసాగుతూ అక్కడ ఉద్యోగం చేస్తున్నాడో లేదో అయితే మాకు విద్యార్థి సంఘాలుగా అనుమానం కలుగుతావుంది పూర్తిస్థాయిలో ఆ ప్రిన్సిపాల్ హోదానన్న రద్దు చేయండి లేదా శాశ్వత ఆర్జెడిగన్నా కొనసాగే బాధ్యతలను ఆయనకు ఇస్తే కనుక ఈ ఇంటర్మీడియట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అవినీతి మాయం చేస్తాడని చెప్పేసి మేము విద్యార్థి సంఘాలుగా ఈ ప్రభుత్వాన్ని కోరుతా ఉన్నాము రేపు భవిష్యత్ కార్యాచరణ ప్రకారము మరొకసారి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి అలాగే రాష్ట్ర ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు కూడా ఆయనకు వత్తాసు పలకడం చాలా విడ్డూరంగా ఉంది మేము గతంలో రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కి ఫిర్యాదు చేస్తే ఇంతవరకు ఆయన పై చర్యలు తీసుకున్న దాఖలాలు అయితే లేవు తక్షణమే ఈయనను ప్రభుత్వానికి సరెండర్ చేసుకోవాలని అవినీతి పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని కోరుతున్నాము ఆయన అవినీతి అక్రమాలపై స్వచ్ఛందంగా ఏసీబీ సిబి సిఐడి విచారణ వేపించుకొని ఆయన నిజాయితీని రుజువు చేసుకోవాలని విద్యార్థి యువజన సంఘాలుగా మేం కొరత ఉన్నాం లేని పక్షంలో ఈ సమస్యపై పెద్ద ఎత్తున రాష్ట్ర ఉద్యమాలకు అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పిలుపునిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలిపారు.